తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

25-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 83 పేజీలు: 10+4 వెల: 6.50







గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసి పహల్గాం ఉగ్రదాడి వివరాల నివేదిక ఇస్తున్న హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగమంత్రి జయశంకర్‌లు

# ప్రధాని మోడీ సభకు భారీ ఏర్పాట్లు

>> జంక్షన్, గోరంట్ల, లామ్‌తాడికొండ క్రాస్‌రోడ్లు, పెదపరిమి మీదుగా వచ్చేవారు ఇ6, ఎన్11, ఇ8, ఎన్10 రహదారుల ద్వారా వేదిక వద్దకు చేరతారు. నరసరావుపేట, సత్తెనపల్లి, అమరావతి, గుంటూరు, పెదమద్దూరు, వైకుంఠపురం, హరిశ్చంద్రపురం, దొండపాడు మీదుగా వచ్చేవారు ఇ3, ఎన్11, ఇ8 రహదారుల ద్వారా వేదిక వద్దకు చేరతారు.

**నేడు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని ఆహ్వానించనున్న చంద్రబాబు దంపతులు!**

సిఎం చంద్రబాబు శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చంద్రబాబు వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి కూడా ఢిల్లీ వెళ్లనున్నారు. చంద్రబాబు దంపతులు రేపు మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరి వెళతారు. అనంతరంసాయంత్రం 4:30 గంటలకు మోదీతో సమావేశం అవుతారు. మే 2వ తేదీని రాజధాని అమరావతిలో చేపట్టనున్న కార్యక్రమానికి ప్రధానిని అధికారికంగా ఆహ్వానించడమే ఈ భేటీ ప్రధాన అజెండాగా తెలుస్తోంది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరిని తర్వాత అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంకల్పించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా మే 2వ తేదీన అమరావతిలో నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, పనులకు శంకుస్థాపన చేయాల్సిందిగా ప్రధాని మోదీని చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనలో కోరనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు శ్రీకారం చుట్టాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అమరావతిలో జరగనున్న బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పి.నారాయణ మీడియాకు వెల్లడించారు. సభా స్థలికి ప్రజలు సులభంగా చేరుకునేందుకు జాతీయ రహదారికి అనుసంధానంగా 8 రోడ్లను, వాహనాల పార్కింగ్ కోసం 11 విశాలమైన ప్రదేశాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సభా ప్రాంగణంలో మొత్తం మూడు వేదికలను ఏర్పాటు చేయనున్నామని, ప్రధాన వేదికతో పాటు మరో వేదికపై రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు, మహిళలు, రాజధాని పరిరక్షణ, ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులు ఉంటారని మంత్రి నారాయణ వివరించారు. అంతేకాకుండా హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు సుమారు 1.1 కిలోమీటర్ల మేర ప్రధాని మోదీ రోడ్ షో కూడా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన, ప్రధానితో భేటీ అనంతరం మే 2 నాటి కార్యక్రమంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# పహల్గాం దాడికి నిరసనగా దేశవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ

## ఎఐసిసి వర్కింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** జమ్ము కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇందులో పాకిస్థాన్ ప్రధాన సూత్రధారని దుయ్యబట్టింది. ఇది నేరుగా ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించిన కాంగ్రెస్, ఉగ్రదాడిపై సమగ్ర విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఐక్యంగా ఉండాల్సిన ఇలాంటి సమయంలో విభజనను ప్రోత్సహించేలా బిజెపి వ్యవహరిస్తుందని విమర్శించింది. జమ్ము కశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో కాంగ్రెస్ అత్యున్నత విధాయక మండలి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించింది. ఇందులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పాల్గొన్నారు. సీడబ్ల్యూసీ వివరాలను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో 25న అంటే శుక్రవారం దేశవ్యాప్తంగా కొవ్వుత్తులతో ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. త్వరలో ప్రారంభమయ్యే అమర్ నాథ్ యాత్ర నేపథ్యంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలని సూచించారు. కాంగ్రెస్ డిమాండ్‌ను అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ అంశం తీవ్రత దృష్ట్యా దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరు కావాలని ఆశిస్తున్నాం. ఇది నేరుగా మన ఐక్యత, భద్రతపై దాడిగా భావించాలి. ఈ క్రమంలోనే దాడిపై అన్ని కోణాలపైనా సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించామని కాంగ్రెస్‌నేత పవన్ ఖేడా తెలిపారు. మరోవైపు జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన పార్లమెంటు భవనంలో ఈ భేటీ జరగనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఉగ్రదాడి ఘటన, తీసుకున్న చర్యలను కేంద్ర ప్రభుత్వం వివరించనుంది. ఉగ్రదాడి ఘటనపై అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేసిన నేపథ్యంలో ఈ భేటీ జరగనుంది.

# పుణ్య స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** పుణ్య స్నానానికి వెళ్లి ఇరువురు మృతి చెందినఘటన వెలుగులోకి వచ్చింది. ఏలేశ్వరం మండలంలోని ఎర్రవరం జాతీయ రహదారి సమీపంలో ఏలేరు కాలువలోకి స్నానానికి దిగి అమ్మమ్మ మనవడు మృతి చెందిన సంఘటన గురువారం తెలిసింది. ఈ మేరకు ఏలేశ్వరం ఎస్సై ఎన్. రామలింగేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన అరటకోట్ల సత్యవతి (52) తన కూతురి కొడుకు ఆయన ఐదో తరగతి చదువుతున్న గోర్స వీర మనోజ్ (12)ను తీసుకుని బుధవారం సాయంత్రం ఏలేరు కాలువలో స్నానానికి దిగింది. ప్రమాదవశాస్తూ కాలువలో పడిఊపిరి ఆడక పోవడంతో ఇద్దరు మునిగి చనిపోయారని తెలిపారు.గురువారం సత్యవతి మృతదేహం నీటిలోతేలింది. స్థానికులుగుర్తించి గుర్తు తెలియని మృత దేహంగా పోలీసులకు ఫిర్యాదుచేశారు. కాలువ గట్టుపై ఇరువురి చెప్పులు ఉండడం వలన అనుమానం వచ్చి గాలింపు చర్యలు చేపట్టగా మనోజ్ మృతదేహం లభించింది. వీరి ఇంటి సమీపంలో ఉన్న గ్రామ దేవత ఉత్సవాలు ఉండడంతో పవిత్ర స్నానం చేసేందుకు ఏలేరు కాలువలో స్నానానికి బుధవారం సాయంత్రం వెళ్ళినట్టు కుమార్తె గోర్స రమణమ్మ తెలిపింది. రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# భారత్‌పైనా పాక్ ఆంక్షలు!

## జలయుద్ధాన్ని ప్రకటిస్తున్న భారత్: పాక్ ఆరోపణలు

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో వాఘా బోర్డర్‌ను మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. నేషనల్ సెక్యూటీ కమిటీ(ఎన్‌ఎస్సీ) సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. కశ్మీర్‌లో జరిగిన దాడి తర్వాత భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్ అత్యవసరంగా ఎన్సీసీ మీటింగ్‌ను నిర్వహించింది. పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది. ఆ భేటీలో టాప్ సివిల్, మిలిటరీ నేతలు పాల్గొన్నారు. పెహల్గామ్ ఘటన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలకు కౌంటర్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. పాక్ ప్రధాని కార్యాలయం తన ప్రకటనలో ప్రాంతీయ భద్రతా, జాతీయ భద్రతా పర్యావరణం గురించి పేర్కొన్నది. 1972లో కుదిరిన సిమ్లా ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. దీంతో వాఘా బోర్డర్‌ను మూసివేశారు. పాక్ తీసుకున్న నిర్ణయాలు ఇవే. సింధూ జలాల ఒప్పందం రద్దును వ్యతిరేకించిన పాకిస్తాన్. నీటి మళ్లింపును యుద్ధ చర్యగా భావిస్తామని పేర్కొంది. వాఘా బోర్డర్ మూసివేస్తున్నట్లు తెలిపిన పాక్ సార్క్ వీసా మినహాయింపులు భారత్‌కు కూడా తాము రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. పాక్‌లో ఉన్న భారతీయులు 48 గంటల్లో వెళ్లిపోవాలి. పాక్‌లో భారత హై కమీషన్ సభ్యుల సంఖ్య 30కి కుదిస్తున్నట్లు తెలిపింది. భారతీయ విమానాలకు తక్షణమే పాక్ ఎయిర్‌స్పేస్ మూసివేస్తున్నట్లు ప్రకటించిన పాక్ భారత్‌తో అన్ని రకాల వాణిజ్యం నిలిపివేస్తున్నట్లు తెలిపింది. పెహల్గామ్ దాడిలో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు చూపాలని పాకిస్థాన్ కోరింది. ప్రపంచ దేశాలకు ఆ ఆధారాలను వెల్లడించాలని పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ ధర్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇతరులతో కలిసి మాట్లాడారు. శ్రీనగర్‌లోకి కొందరు విదేశీయులు ఆయుధాలతో ప్రవేశించారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని డిప్యూటీ ప్రధాని దార్ తెలిపారు. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆ వ్యక్తులను శ్రీనగర్‌లో దాచినట్లు పాక్ డిప్యూటీ పిఎం ఆరోపించారు. భారతీయ నిఘా సంస్థలు విదేశీయులకు సపోర్టు ఇస్తున్నాయని, ఆ విదేశీయులు భారత్‌కు ఐఈడీలు సరఫరా చేస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఒకవేళ భారత్ తమపై ఎలాంటి చర్యలకు దిగినా, దాన్ని ఎదుర్కొనేందుకు పాక్ సైనిక దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి భారత్ జలయుద్ధానికి పాల్పడుతోందని వ్యాఖ్యానించింది. భారత్ నిర్ణయాన్ని చట్టవిరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో జరిగిన ఈ ఒప్పందం నుంచి భారత్ ఏకపక్షంగా బయటకు రాలేదని తెలిపింది. సింధూ జలాల్లోని ప్రతి నీటి బొట్టుపై తమకు హక్కు ఉందని వ్యాఖ్యానించింది. ఈ చర్యను చట్టబద్ధంగా సవాల్ చేస్తామని ప్రకటించింది.

# నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిందే

>> ఆచరిస్తారని అడిగి మరీ ఉగ్రవాదులు ఘోరంగా, కిరాతకంగా తుపాకీగుళ్లతో చంపేశారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికో ఇక్కడికి రాలేదు. ఆ కుటుంబాలకు, ఆ బిడ్డలకు తోడుగా ఉంటామని భరోసా కల్పించేందుకే తాను కావలికి రావడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం ఉందని ఈ భరోసాతోనే పర్యాటకులు కాశ్మీర్ అందాలను చూసేందుకు వెళుతున్నారని పవన్‌కల్యాణ్ తెలిపారు. 1986-89 మధ్యకాలంలో సినిమా షూటింగ్‌ల కోసం తాను కాశ్మీర్‌కు ప్రతి సంవత్సరం వెళ్లేవాడినన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఉగ్రవాదులు దారుణాలకు తెగబడడంతో వారిని పూర్తిస్థాయిలో ఏరివేయాల్సిన సమయం మళ్లీ ఆసన్నమైందన్నారు. ఉగ్రవాదుల దారుణాలపై మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేస్తారన్నారు. విశాఖపట్నానికి వెళ్లి అక్కడ పరామర్శించి వస్తానన్నారు. ఉగ్రవాదుల అణచివేతకు భారతప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. ఈ సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఆర్టీసి ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో పాక్ హైకమిషన్‌వద్ద నిరసన ప్రదర్శన

**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల భారీగా జనం గుమిగూడి నిరసన తెలిపారు. భారత్‌లో ఉగ్ర దాడులకు పాల్పడుతున్న ఆ దేశంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ భారీ నిరసన నేపథ్యంలో పాకిస్థాన్ హైకమిషన్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా పోలీస్ బలగాలను మోహరించారు.

జాతీయ జెండాలను చేతపట్టి నిరసన చేస్తున్న జనాన్ని శాంతింపజేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య దౌత్య సంబంధాలు మరింతగా దెబ్బతిన్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక ఎక్స్ ఖాతా వినియోగాన్ని భారత్ నిలిపివేసింది. దశాబ్దాల నాటి సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. పాకిస్థాన్ దౌత్య సిబ్బందిని బహిష్కరించింది. భారత్, పాకిస్థాన్ హైకమిషన్లలోని సిబ్బంది సంఖ్యను 55 నుంచి 30కు తగ్గించింది.

మరోవైపు ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ నుంచి రక్షణ, నౌకాదళం, వైమానిక సలహాదారులందరినీ భారత్ బహిష్కరించింది. వారంలోగా దేశం విడిచి వెళ్లాలని వారికి సూచించింది. అలాగే ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి సైనిక సలహాదారులను ఉపసంహరించింది. ఇరు దేశాల రాయబార కార్యాలయాల్లో సేవా సలహాదారులకు కేటాయించిన ఐదుగురు సహాయక సిబ్బందిని కూడా భారత్ రీకాల్ చేసింది.

## గోపి అరెస్ట్

>> రజినిపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలోనే గోపీని అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో అతడిని ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. క్రషర్ యజమానిని బెదిరించారని గోపీపై ఆరోపణలు రావడంతో అరెస్టు చేశారు. ఈ కేసులో అతడు ఏ3గా ఉన్నారు. గోపీని తదుపరి చర్యల నిమిత్తం ఏపీ తరలించనున్నట్లు సమాచారం. ఆయనను విచారణ అనంతరం రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉంది.

### వారం - వర్జ్యం

తేది : 25-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.ద్వాదశి ఉ.11.45
పూర్వాభాద్ర ఉ.8.53
వర్జ్యం మ.3.34-సా.5.13
దు.ఉ.8.19-9.10, 2) మ.12.32-1.23
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శనం.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**సింహం:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. విందు వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగాలు ఆశాజనకంగా ఉంటాయి. వస్తు సేకరణ.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. శ్రమ తప్పదు. ఆధ్యాత్మిక చింతన.

**మకరం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాల విషయంలో జాగ్రత్త అవసరం. ఉద్యోగాలలో చికాకులు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మానవీయ కోణం ప్రధానం

>> దోహదపడుతుంది. రాష్ట్రంలో ఈ అంశంపై ఇప్పటికే 200 లకు పైగా కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి 9000 మందికి పైగా అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి ప్రభుత్వ శాఖలోను నూతన ఆలోచలను వెలికి తీసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు సంబంధిత సాంకేతికతలు వినియోగపడతాయి.

**రెండు రోజుల పాటు వర్క్‌షాప్**

రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో గుడ్ గవర్నెన్స్ కోసం ఎఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఎఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ జరుగుతాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్‌ను అధికారులు పరిశీలిస్తారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ద్వారా నిపుణులు విశ్లేషిస్తారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని వివరిస్తారు. వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు హాజరుకాగా, రెండోరోజు విభాగాధిపతులు పాల్గొంటారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌సంబంధిత సాంకేతికతలపై నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల వర్కుషాపు మంచి ప్రయత్నం అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక వినియోగం మరియు కృత్రిమ మేధ ద్వారా సకాలంలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందజేసేందుకు ఈ వర్కుషాపు దోహదపడుతుంది. రాష్ట్రంలో ఈ అంశంపై ఇప్పటికే 200 లకు పైగా కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి 9000 మందికి పైగా అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి ప్రభుత్వ శాఖలోను నూతన ఆలోచలను వెలికి తీసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌సంబంధిత సాంకేతికతలు వినియోగపడతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ఐటి కార్యదర్శి, లీనిగ్ర్రు ద్నీగి మాజీ సెక్రటరీ ఆర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ.దేశంలోనే తొలిసారిగా 1996లో ఐటి గురించిన మాట్లాడిన ముఖ్యమంత్రి ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే అన్నారు.రాష్ట్ర స్థాయిలో విజనరీ లీడర్షిప్ ఉండటంతోనే ఇటు వంటి ఇనిషియేటివ్ లకు అవకాశం కలిగింది. గుడ్ గవర్నెన్సులో భాగంగా ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ మరియు సాంకేతికత వహించే కీలకత పాత్రను ఆయన వివరించారు..ఈ వర్కుషాపు ప్రారంభానికి స్వాగతం పలికిన కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ద్వారా నాణ్యమైన సేవలను ప్రజలకు అందజేసేందుకు ఈ వర్కుషాపు ఎంతో దోహదపడుతుందన్నారు. శిక్షణ అనేది నిరంతరమైన ప్రక్రియ అని, దాదాపు 300కు పైగా యూజ్డు కేసులను ఈ వర్కుషాపులో వివరించడం జరుగుతుందన్నారు. టూ వే కమ్యునికేషన్ విధానంలో ఈ వర్కుషాపు నిర్వహించడం జరుగుతుందని, అధికారులకు తలెత్తే సందేహాలను, సమస్యలను నివృత్తి పర్చుకునేందుకు ఈ వర్కుషాపు ఎంతగానో దోహదపడుతుంది, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ వర్క్‌షాప్‌కు సిఎస్, డిజిపి, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్,వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్ హాజరయ్యారు .



న్యూఢిల్లీలో గురువారం పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అయిన దృశ్యం

# తిరుపతిలో హై అలర్ట్!

>>యాత్రికుల వసతి సముదాయాలు, స్టార్ హోటళ్లు, నగరశివార్లలోని స్టార్ హోటళ్లు, స్టేహోమ్‌లు, లాడ్జీలు ఇలా దాదాపు వెయ్యిమంది పోలీసులు తనిఖీల్లో నిమగ్నమయ్యారు. తిరుమలకు వచ్చే అలిపిరి తనిఖీ కేంద్రంలోనేగాక ఘాట్‌రోడ్ల మధ్యలోనూ, తిరుమలలోనూ యాత్రికుల వసతి సముదాయాలు, ఆర్టీసి బస్టాండు, పాపవినాశనం, గోగర్భం, పసుపుధార,కుమారధార జలాశయాల ప్రాజెక్టులు ఉన్న అటవీప్రాంతాలను జల్లెడ పడుతూన్నారు. అనంతపురం రేంజి డిఐజి బాజ్‌పేయి షిమోషి ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో అడిషనల్ ఎస్పీలు రవిమనోహరచారి. వెంకట్రావు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రలు నిశితంగా భక్తులను తనిఖీ చేస్తున్నారు. వాహనాల్లో వస్తున్న వారు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, వారి ఆధార్‌కార్డులను పకడ్బందీగా తనిఖీ చేసి పంపుతున్నారు. ఉగ్రముప్పు పొంచి ఉందనే నిఘా వర్గాల హెచ్చరికలతో తనిఖీలు ముమ్మరం చేశారు. సాధారణంగానే మూడంచెల తనిఖీలు జురుగుతుంటాయి. ఈ హెచ్చరికల నేపథ్యంలో ముష్కరుల కోసం పోలీసులు జల్లెడపడుతున్నారు. తిరుమలకు వస్తున్న భక్తులను మాత్రం మరింతగా అలర్ట్‌గా తనిఖీ చేస్తున్నారు.అలిపిరి వద్దనుండే భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడంతోబాటు ఘాట్‌రోడ్లలో మధ్యలోనూ వాహనాల తనిఖీ జరగడం మరింతగా అప్రమత్తమయ్యారు. తిరుమల ఘాట్‌రోడ్లపై విజిలెన్స్ మరింత ఫోకస్ పెట్టింది. ఏ మాత్రం అనుమానం ఉన్నా వారి గుర్తింపుకార్డులు, ఆధార్‌కార్డులను ప్రత్యేక యాప్‌లద్వారా తనిఖీ చేస్తున్నారు.ఎవరైనా అనుమానంగా కనిపిస్తే విచారణ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. తిరుమలలో 90వేలమంది వరకు యాత్రికులు ఉంటున్నందున ప్రధాన ప్రాంతాలు, అతిధిగృహాలు, శ్రీవారి ఆలయం పరిసరాలు, ఆలయ మాఢవీధులుల్లో పోలీసులు, విజిలెన్స్ నిఘాతో బాటు ఆక్టోపస్ బలగాలు మొహరించి కాపలా కాస్తున్నారు. తిరుమలను గతంలో ఎన్నడూలేని విధంగా హైఅలర్ట్ జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా, అనుమానితులను విచారణ చేసిన తరువాతే పంపాలని కూడా పోలీసు ఉన్నతాధికారులనుండి స్పష్టమైన ఆదేశాలందాయి.

# ఊహించని రీతిలో శిక్షిస్తాం

>> నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ తమకు అండగా నిలిచారని అన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలుకొట్టలేరని మోడీ స్పష్టం చేశారు. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసే సమయం వచ్చింది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్లమంది ప్రజలు విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి ట్రాక్‌చేసి శిక్షిస్తామని భారతీయులకు హామీ ఇస్తున్నానని మోడీ పేర్కొన్నారు. ఈ విపత్కర స్థితి ఎదుర్కొనేందుకు దేశం మొత్తం ఏకతాటిపై ఉందని అన్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు జరిపిన దాడిలో 26 మంది మరణించిన విషయం తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు ముష్కరులు.

# పహల్గాం దాడిపై విదేశీ మద్దతు కూడగడుతున్న భారత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జర్మనీ, జపాన్, పోలాండ్, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఖతర్‌తో సహా అనేక దేశాల రాయబారులతో విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌత్ బ్లాక్‌లోని కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. పహల్గాం దాడి ఘటన ఆయా దేశాల రాయబారులకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వివరించారు. పాక్ అండతో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డ తీరును ఆయా దేశాలకు వివరించి దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు ఉగ్రదాదుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది. చైనా, కెనడాతో సహా జీ20 దేశాలు, ఎంపిక చేసిన దేశాల రాయబారులకు పహల్గాం ఉగ్రవాద దాడి గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖ వివరించింది. సమావేశం దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగింది. పహల్గాంలో ఉగ్రవాదులు ఎలా మారణకాండ సృష్టించారో వివరించి.. అంతర్జాతీయంగా ఆయా దేశాల మద్దతును కూడగట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ అత్యున్నత దౌత్యవేత్త సాద్ అహ్మద్‌ను సైతం పిలిపించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం ఆయనకు 'పర్సన్ నాన్ గ్రాటా' నోట్‌ను జారీ చేసింది. పర్సన నాన్ గ్రాటా అంటే ఒక దౌత్యవేత్త లేదంటే.. ఓ విదేశీ వ్యక్తికి ఒక నిర్దిష్ట దేశంలో ప్రవేశం లేదంటే.. బస నిరాకరించినట్లుగా అర్థం. భారతదేశం ఈ నోట్‌ను పాకిస్తాన్ దౌత్యవేత్తలకు అందజేసింది. వారంతా వారంలోగా భారత్‌ను విడిచి వెళ్లాల్సి ఉండనున్నది. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన సీసీఎస్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా ఇతర సీనియర్ మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉగ్రవాద దాడిని తీవ్రంగా పరిగణించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో నియామకమైన రక్షణ, నావికాదళం, వైమానిక దళ సలహాదారులను పర్సన నాన్ గ్రాటా గా ప్రకటించాలని సీసీఎస్ నిర్ణయించిందని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. ఈ క్రమంలో ఆయా దౌత్యవేత్తలను వారం రోజుల్లోగా భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు.

# విసిగా డాక్టర్ చంద్రశేఖర్

>> యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవిని ఇన్చార్జిలతో నడిపారు. కాగా సదరు వైస్ ఛాన్సలర్ పదవి విషయంలో రాష్ట్రంలోని ప్రముఖుల పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆసక్తితో డాక్టర్ చంద్రశేఖర్‌కు వైస్ ఛాన్సలర్‌గా అవకాశం ఇచ్చినట్లు సమాచారం. రాయలసీమకు చెందిన ఆయనకు వైస్ ఛాన్సలర్ పదవి ఇవ్వడంతో రాయలసీమలోని పలువురు నాయకులు, వైద్యులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమలోని పలు జిల్లాల్లో వైద్య సేవలు అందించిన ఆయన.. గత ప్రభుత్వ హయాంలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అణచివేతకు గురయ్యారు. దీంతో ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు న్యాయం చేసిందనే చర్చ జరుగుతోంది. ఆయన సేవలను గుర్తించి ఆయనకు వైస్ ఛాన్సలర్ పదవి ఇవ్వడం పట్ల డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ పులాల చంద్రశేఖర్ 1960లో జన్మించారు. 1987లో చిత్తూరు జిల్లా రంగరాజపురంలో వైద్యునిగా ప్రస్థానం ప్రారంభించారు. తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలో ఏడు సంవత్సరాలు పనిచేశారు. అటు తరువాత కర్నూలు మెడికల్ కళాశాలలో వివిధ హోదాలలో పనిచేశారు. కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గాను, కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గాను, అడిషనల్ డిఎంఈ గాను పనిచేసి 2023లో పదవీ విరమణ చేశారు. అనంతరం రీ అపాయింట్మెంట్ మేరకు కర్నూలు జనరల్ ఆస్పత్రికి కార్డియాలజీ విభాగం హెచ్ఓడిగా పనిచేస్తున్నారు.

# 26 నుంచి మత్స్యకార భరోసా

>> ఏళ్ల కిందటి వరకు బియ్యం ఇచ్చేవారు. ఆ తర్వాత నగదు అందిస్తూ వస్తున్నారు. అర్హత కలిగిన వారికి మత్స్యకార భరోసా కింద రూ.20 వేల చొప్పున ఇవ్వనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఇంజిన్ తెప్పకు ఆరుగురు, పెద్ద మర పడవలకు 8 మంది ఉంటారు. చేపల వేట నిషేధానికి సంబంధించి గ్రామాల వారీగా ఉద్యోగులకు సూచనలు చేశామని అధికారులు తెలిపారు. మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించి చేపల వేటకు వెళ్తే కేసులు నమోదు చేయడంతోపాటు సంక్షేమ పథకాల లబ్ధికి దూరమవుతారని హెచ్చరించారు. ఈ నెల 26న అమరావతి నుంచి విశాఖ మీదుగా బుడగట్లపాలెం వెళ్లనున్న సిఎం మత్స్యకారులకు భృతిని అందజేసి వారితో ముఖాముఖి నిర్వహించనున్నారు. ప్రజావేదిక నిర్వహణతో పాటు పార్టీ నేతలతోనూ సిఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం తిరిగి విశాఖ మీదుగా అమరావతికి ముఖ్యమంత్రి రానున్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

25-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 83 పేజీలు: 10+4 వెల: 6.50

భారత్‌పైనా పాక్ ఆంక్షలు 2లో
పహల్గాం దాడికి నిరసనగా దేశవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ: కాంగ్రెస్



## ఉగ్రముష్కరులు ఊహించని రీతిలో శిక్షిస్తాం

### ప్రధానిమోడీ హెచ్చరికలు


**మధుబని(బీహార్), ఏప్రిల్ 24:** పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ ముష్కరులకు ఊహించని రీతిలో శిక్షిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని, వారిని మట్టిలో కలిపి సమయం ఆసన్నమైందన్నారు. ఇది పర్యటకులపై జరిగిన దాడి కాదని, భారత్ ఆత్మపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, వెంటాడి భారత్ హతమారుస్తుందని స్పష్టం చేశారు. గురువారం బిహార్ మధుబనిలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న మోడీ, పహల్గాం ఉగ్రదాడిపై తొలిసారి మాట్లాడారు. ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఉగ్రదాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోడీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు.

కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉందని మోడీ తెలిపారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయిందని, ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడని అన్నారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం చేసేందుకు ప్రతి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని చెప్పారు. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని మోడీ హెచ్చరించారు. ఏఉగ్రవాది ఎక్కడ నక్కినాసరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానిమోడీ నొక్కిచెప్పారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్నవారికి కలలోకూడా ఊహించనివిధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. అదే సమయంలో భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని >>2

# కృత్రిమ మేధ వినియోగంలో మానవీయ కోణం ముఖ్యం

## టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లోసేవలు డెలివరీ

### స్మార్ట్ పాలనకు, ప్రాధాన్యం.. త్వరలో భారీ డేటా లేక్: సిఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 24 :** పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(కృతిమ మేధస్సు)కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయ కోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని అన్నారు. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని... రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అంశంపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో జరిగిన వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. 30 ఏళ్లనాడు చేసిన ప్రయత్నంతో నేడు ఎపి టెక్నాలజీలో కీలకంగా ముందుందని ప్రస్తావించారు. మన ప్రభుత్వ వ్యవస్థల్లో మేధాసంపత్తి ఉన్నవారు ఉన్నప్పటికీ ఇంకా పాత విధానాలు అనుసరిస్తున్నారన్నారు. పాలనలో తీరు మారాలన్నారు. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ జరగాలన్నారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ.30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని, దీంతో ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్ దేశానికి ఒక నమూనాగా నిలుస్తుందని, డిజిటల్, డైనమిక్, ప్రజల కోసం పని చేసే పాలనకు ఇది ఆరంభమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత సాంకేతికతలపై నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల వర్క్‌షాపు మంచి ప్రయత్నయం అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక వినియోగం మరియు కృత్రిమ మేధ ద్వారా సకాలంలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందజేసేందుకు ఈ వర్క్‌షాపు >>2

## ప్రధాని మోడీ సభకు భారీ ఏర్పాట్లు

### ఢిల్లీకి వెళ్లి ఆహ్వానించనున్న సిఎం చంద్రబాబు దంపతులు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్ మే 2వ తేదీన ఖరారైంది. ఈ క్రమంలో పర్యటన ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. 15 నిమిషాల పటు రోడ్డుషో, గంట పాటు సాగే ఈ పర్యటనకు అమరావతి చరిత్ర తెలిపే పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ప్రధాని సభకు చేరుకునేందుకు దాదాపు 8 మార్గాలను గుర్తించారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలు విలువ చేసే ప్రాజెక్టు పనులకు మోడీ శంకుస్థాపన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా రాజధాని పనుల పునర్నిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ క్రమంలో అమరావతి పర్యటనకు ప్రధానిని ఆహ్వానించేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం ఢిల్లీ వెళ్లనున్నారు.

**పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన:**
మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి ప్రధాని చేరుకుని హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్‌కి వస్తారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర 15 నిమిషాలపాటు రోడ్డు షోలో పాల్గొంటారు. 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుంది. అనంతరం అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. సభ అనంతరం అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని 5.20కి గన్నవరం నుంచి ఢిల్లీకి వెళతారు.
ప్రధాని సభ కోసం 3 వేదికలు సిద్ధం చేస్తున్నారు. ప్రధాన వేదికపై మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులవుతారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేశారు. దానిపై 100మందిఉంటారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఒక వేదికఉంటుంది. అమరావతి చరిత్ర, సాంస్కృతిక ప్రాధాన్యం, నిర్మాణ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణ, భూసమీకరణ విధానం వంటి అంశాల్ని ప్రధానికి వివరించేందుకు ప్రధాన వేదికకు వెనకవైపు అమరావతి పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇటు విజయవాడ, అటు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, సత్తెనపల్లి మీదుగా ప్రధాని సభకు చేరుకునేందుకు 8 మార్గాలను గుర్తించారు. మొత్తం 9 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ప్రముఖులు ప్రకాశం బ్యారేజీ, ఉండవల్లి, రాజధానిలోని సీడ్‌యాక్సెస్ రోడ్డు, ఎన్10 రహదారుల మీదుగా వేదిక వద్దకు చేరుకుంటారు. హైదరాబాద్, ఏలూరు, విజయవాడ నుంచి వచ్చేవారు జాతీయ రహదారి బైపాస్ బ్రిడ్జిమీదుగా రాజధానిలోకి ప్రవేశించి ఇ8, ఎన్8 రహదారుల ద్వారా వద్దకు చేరతారు. విజయవాడ నుంచి కనకదుర్గ వారధి, తాడేపల్లి మీదుగా వచ్చేవారు భారతమాత విగ్రహం, ఉండవల్లి సెంటర్, కృష్ణాయపాలెం మీదుగా ఈ8, ఎన్9 రహదారుల్లోకి ప్రవేశించి వేదిక వద్దకు చేరతారు.
గుంటూరు, తెనాలి, మంగళగిరి, ఎర్రబాలెం, కృష్ణాయపాలెం మీదుగా వచ్చేవారు ఇ8, ఎన్9 రహదారుల్లోకి ప్రవేశించి వేదిక వద్దకు చేరతారు. కాజా టోల్‌ప్లాజా సమీపంలోని మురుగన్ హోటల్‌వద్ద ఎన్‌హెచ్16 సర్వీసు రోడ్డు లోంచి, ఎన్‌హెచ్ బైపాస్ జంక్షన్, నిడమర్రు, కురగల్లు మీదుగా ఎన్9 రహదారిలోకి ప్రవేశిస్తారు. గుంటూరు అమరావతి రోడ్డు, ఐఆర్ఆర్ >>2

## ఎసిబి వలలో విద్యుత్ ఎఇ



**మక్కువ ( పార్వతీపురం మన్యం జిల్లా ) :** ఏప్రిల్ 24 ప్రభాతవార్త: అవినీతి నిరోధక శాఖ వలలో మక్కువ మండల విద్యుత్ ఎఇ జి జోగినాయుడు చిక్కారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ బి.వి.ఎస్.ఎస్. రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం విజయనగరానికి చెందిన రైతు బి. నరసింహరాజు (74) మక్కువ మండలంలో నగుళ్ళకు సమీపాన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే పదిహేడు వేలు ఇస్తే గాని విద్యుత్ కనెక్షన్ ఇవ్వనని జోగి నాయుడు భీష్మించాడు. ఈ నేపథ్యంలో సదరు రైతు విజయనగరంలోని ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు ఈనెల 22వ తారీఖున ఫిర్యాదు కూడా చేశారు. ఈక్రమంలో ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి గురువారం సాయంత్రం ఏడు గంటలకు స్థానిక విద్యుత్ కార్యాలయంలోనే పదిహేడు వేల లంచం పుచ్చుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. అనంతరం డీ ఎస్పీ మాట్లాడుతూ జోగి నాయుడిని ఎసిబి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ దాడిలో ఎసిబికి చెందిన శ్రీకాకుళం , విజయనగరం సిఐలు మహేష్, భాస్కరరావు, ఎస్సై వాసు, నారాయణతో పాటు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ముర్ముతో అమిత్‌షా, జైశంకర్‌భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్‌మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26 మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం పాక్‌తో సింధునదీజలాల ఒప్పందం తక్షణమే నిలిపి వేస్తున్నట్లు ప్రకటించింది. పాక్ జాతీయులకు అన్న కేటగిరీల వీసాలు రద్దుచేస్తున్నట్లు కూడా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్‌సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసి వేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలోకేంద్ర హోంమంత్రి అమిత్‌షా కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీకావడం కీలక ప్రాధాన్యతను సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీ ఫోటోలను రాష్ట్రపతి తన ఎక్స్‌ఖాతాలో పోస్టుచేసారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత విదేశాంగశాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపికచేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ సుమారు 30 నిమిషాల పాటుకొనసాగినట్లు సమాచారం.



## ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ విసిగా డాక్టర్ చంద్రశేఖర్

**కర్నూలు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా కర్నూలుకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పులాల చంద్రశేఖర్ ను నియమించారు. ఆ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన ఈరోజు నుంచి మూడు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న హెల్త్ >>2

## మాజీ మంత్రి విడదల రజిని మరిది గోపి అరెస్ట్

**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీకి చెందిన మాజీ మంత్రి విడదల రజిని మరిది గోపిని ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఆయన్ను అరెస్టుచేసి విజయవాడకు తరలిస్తున్నారు. యడ్లపాడులో కంకర క్వారీ యజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేశారని గోపీతో పాటు విడదల >>2

## ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిందే

### ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్


గురువారం కావలిలో మధుసూధన్ భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. చిత్రంలో మంత్రి నాదెండ్ల


**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** భారతదేశంలో ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడిలో అశువులుబాసిన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి ఆనాలవారివీధిలోని నివాసంలో సోమిశెట్టి మధుసూధన్ భౌతికకాయాన్ని గురువారం డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్ సందర్శించి నివాళులర్పించారు. భౌతికకాయంపై పూలమాల ఉంచారు. భార్య, బిడ్డలను ఓదార్చారు. ఇద్దరు పిల్లలను అక్కునచేర్చుకుని నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. దాదాపు గంట పదినిముషాలపాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన దారుణాన్ని అడిగి తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.
మధుసూధన్ దారుణ హత్యోదంతం అత్యంత హృదయవిదారక సంఘటన అని ఆందోళన వ్యక్తంచేశారు. ఉగ్రవాదులు చేసినదాడిని భారతదేశం మర్చిపోదన్నారు. బాధిత కుటుంబసభ్యుల బాధ, వారు అనుభవిస్తున్న మానసిక క్షోభ మాటల్లో చెప్పనలవికాదన్నారు. మాటలు రావడంలేదని అంటూ భావోద్వేగానికి గురయ్యారు. జరిగినసంఘటనను తలచుకుంటే తనకడుపు రగిలిపోతుందని తెలిపారు. పర్యాటకులను మీది ఏమతంఅని, ఏ ధర్మం >>2

## పహల్గామ్ ఉగ్ర దాడితో తిరుమల, తిరుపతిలో హై అలర్ట్!

### తిరుమల ఘాట్‌లో ఆకస్మిక తనిఖీలు


అలిపిరి టోల్‌గేట్‌వద్ద వాహనాల తనిఖీలు చేస్తున్న దృశ్యం

**తిరుమల, ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడితో ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతిలో కేంద్ర నిఘావర్గాలు హైఅలర్ట్ ప్రకటించారు. దీంతో ఉన్నఫళంగా బుధవారం అర్ధరాత్రి నుండి తిరుపతి, తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రంతోబాటు తిరుమల రెండు, మొదటిఘాట్‌రోడ్లులో పలు చోట్ల ,లింకురోడ్డు వద్ద తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ భద్రత సిబ్బంది ఒక్కసారిగా రోడ్లపైకి చేరుకుని ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు.
తెల్లవారుజామున నుండి గురువారం రాత్రి వరకు ఈ తనిఖీలు కొనసాగాయి. పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేసి దేశంలోని ప్రధాన ప్రాంతాలకు రావచ్చనే అనుమానాలతో తిరుమల,తిరుపతిలో పోలీసు అధికారులు హైఅలర్ట్ ప్రకటించి ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా బస్టాండులు, రైల్వేస్టేషన్, విమానాశ్రయం, >>2



## రారెత్తిస్తున్న ఎండలు

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి.రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు గురువారం 43 డిగ్రీలు పైనే ఉంటున్నాయి. విపరీతమైన ఉక్కపోత అధిక ఉష్ణోగ్రత తోపాటు పెద్దయెత్తున వడగాడ్పులు వీస్తున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా బుధవారం నంద్యాల జిల్లా గోనవరంలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ నెలలో ప్రస్తుతం నమోదైన ఉష్ణోగ్రతే అత్యధికమని ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రకాశం వైఎస్ఆర్ కడప జిల్లా, కర్నూలు, పల్నాడు జిల్లా నెల్లూరు జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, శ్రీకాకుళం,గుంటూరు, ఏలూరు,కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకు 45డిగ్రీల చొప్పున సగటు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంతేకాకుండా వైఎస్ఆర్ జిల్లాలో 28 ప్రాంతాలు, నంద్యాలలో 22, ప్రకాశంలో 17, పల్నాడు 14, కర్నూలు 10, ఇతర చోట్లతో కలుపుకుని 135 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు కూర్మనాథ్ తెలిపారు. గురువారం 30 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మరో 29 మండలాల్లో వడగాడ్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## 26 నుంచి మత్స్యకార భరోసా

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకార భరోసాను ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు సిఎం చంద్రబాబు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమాన్ని సిఎం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని స్వయంగా సిఎం అందజేయనున్నారు. 'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు ఈ విషయం వివరించారు. రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచారు. ఇప్పటికే ప్రభుత్వం మంత్రివర్గంలో ఆమోదించి ఉత్తర్వులు జారీ చేసింది.రొయ్యలు, చేపలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. ఇందుకు 2 నెలల సమయం పడుతుంది. తద్వారా ఇవి మత్స్యకారుల ఉపాధికి దారి చూపుతాయి. ఈ కారణంతోనే ఏటా చేపల నిషేధం అమలులో ఉంటుంది. ఈ సమయంలో మర, ఇంజిన్ బోట్లు వేటకు దూరంగా ఉండాలి. కర్ర తెప్పలకు ఎలాంటి ఆంక్షలు ఉండవు. మత్స్యకారులు నిబంధనలు అతిక్రమించకుండా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేస్తుంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 15 >>2

వార్త

నేరం చేసిన వాడిని శిక్షించడమే ప్రధానం కాదు. ఆ నేరం చేయడానికి ఏ పరిస్థితులు అతడ్ని పురికొల్పాయో వాటిని తొలగించడం ప్రధానం.

-ఎమ్.ఎస్.రాయ్

# తెలుగును నిర్లక్ష్యం చేయొద్దు

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించి పెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియనివిషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడం విద్యారూపంలో అందించే ప్రయత్నం చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోయాయి. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాషను తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమావాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇదంతా తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తిచేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ మరొకపక్కతెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. ఇప్పుడు కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా తెలుగుకు బదులు సంస్కృత భాషను ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడంపట్ల తెలుగు భాషాప్రియులు ఆవేదన చెందుతున్నారు. పాఠశాల స్థాయిలో ఒక సబ్జెక్టుగా ఉన్న తెలుగుకు ఆపై ఉన్నతస్థాయి చదువుల్లో ఎలాంటి చోటు లేకుండాపోయింది. కేవలం మార్కుల కోసమే ఇంటర్మీడియేట్ స్థాయిలో తెలుగు స్థానంలో మరొక భాషను ఎంచుకునే ధోరణులు పెరిగిపోవడంతో విద్యార్థులకు ఏ భాషారాని పరిస్థితినెలకొంది. తాజాగా ప్రభుత్వజూనియర్ కళాశాలలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ ఇంట ర్‌బోర్డు నిర్ణయించింది. దీంతో ఇంటర్మీడియేట్ స్థాయి నుంచే తెలుగు పూర్తిగా కనుమరుగైపోతుందనే ఆందో ళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు అన్ని ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడి యేట్ కాలేజీల్లో మార్కుల కోసంఅంటూ పిల్లలను సంస్కృతం, ఇతర భాషలవైపు మళ్లిస్తున్నారు. మాతృభాషను పూర్తిగా విస్మరిస్తున్నారు. పోని ఆ భాషలైనా సమగ్రంగా నేర్చుకునే విధంగా బోధిస్తున్నారంటే అదికూడా లేదు. బట్టీపట్టిన పది, పన్నెండు పదాలను పరీక్షల్లో రాసి మమ అనిపించినా నూటికితొంభై మార్కులకుపైగా వేసేస్తున్నారు. వాస్తవంగా ఆ భాషల్లో సొంతంగా నాలుగైదు వ్యాఖ్యలు సమగ్రంగా రాయడం, చదవడం రావడం లేదు. ఇది అందరికి తెలిసిందే. ఆసక్తి మేరకు ఏ భాష అయినా నేర్చుకోవచ్చు. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ కేవలం మార్కుల కోసమే అమ్మభాషను కనుమరుగు చేయడం న్యాయం కాదు. అంతేకాదు తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలుగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నదికాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచ బ్యాంకు గ్లోబల్ విలేజ్‌గా మారిపో యిన మాట వాస్తవమే కావొచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమి తులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులు పెట్టొదని చెప్పడం లేదు. అన్య భాషలను ద్వేషించమని అనడంలేదు. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధనక్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయనే చెప్పొచ్చు. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభు త్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరి పాటి అయింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు దేశంలోనే అప్పట్లో రెండో అతిపెద్ద భాషగా గుర్తింపు పొందింది. తమిళ, కన్నడ, మళయా లం వంటి వాడుకలో ఉన్న భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యలేలిన భాషలు క్రమే పీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఇంతటి సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగును 1966 మే పద్నాలుగు ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులో ఉండాలనినిర్దేశించారు. ప్రాథమిక స్థాయి నుంచే తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నోఉపన్యాసాలు ఇస్తారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగులో తమ భావాలనుస్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేం త పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయ త్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటం నమూషిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా అవి అమలుకు నోచుకోవడం లేదు. పేరుకు అధికార భాషాసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఏవో నామమాత్రపు అధికారాలు తప్ప కనీసం కార్యాలయంలో తెలుగును అమలుచేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికా రాలను కట్టబెట్టలేదు. ప్రభుత్వ శాఖలన్నింటిల్లోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుంది. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకోండి, కానీ ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.


# వివాదాల సుడిగుండంలో గవర్నర్ వ్యవస్థ!

*ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ నిర్ణయాలను కేవలం కేంద్రం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ నిరాకరిస్తున్నారు. ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యం మీద దాడి మినహా మరేమీ కాదు. గవర్నర్ల ద్వారా రాజ్యాంగంపై జరుగుతున్న ఈ దాడి సాధారణంగా జరుగుతున్న దాడికాదు. మన లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని తిరగరాయడానికి ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న దాడి. అందువల్ల ఈదాడిని ఇతర అంశాలతో సంబంధం లేకుండా చూడలేం. మన రాజ్యాంగంలోని అన్నిమౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది.*




నాదెండ్ల శ్రీనివాస్

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలూ వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకు చర్చనీయాంశం అవుతోంది. రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమోతోంది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. తరుచూ ఏవో ఒక ప్రకంపనలు చెలరేగుతూనే ఉన్నాయి. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కో రాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదం అవడంతో దేశవ్యాప్తంగా చర్చనడుస్తోంది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ తోసహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు. అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రిమండలిపై, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రుల మండలితో అధికారాన్ని పంచుకుంటారు. ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ అవసరం. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఐదేళ్ల కాలానికి భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కి కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా అధికారుల ద్వారా పరిపాలన చేయవచ్చనేది దీనర్థం. అయితే గవర్నర్ వ్యవస్థ అనేది స్వాతంత్య్రానికి పూర్వం అంటే బ్రిటిష్ పాలన నుండే ఉన్నది. అప్పట్లో వైశ్రాయ్ కీలకమైన పదవి. గవర్నర్ కేవలం కార్యనిర్వాహక అధిపతి. బ్రిటిష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశంతో దీనిని కొనసాగిస్తున్నారు. కానీ ఇదే గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్కు ఉంది. అయినా ఆ బిల్లును అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలో గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో గతంలో ఇలాంటి వివాదాలు తారాస్థాయికి వెళ్లాయి. మొన్నటిదాకా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి గవర్నర్ మధ్య వివాదం గతంలో నిత్యకృత్యంలో మారింది. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్‌వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. అయితే ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చినతీర్పు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్. ఎన్.రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్యవ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉందని, గవర్నర్ తన పదవి ద్వారా స్వాతంత్య్రాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించింది. అలాగే బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది.




అలాగే వైస్ ఛాన్సలర్లు, ఇతర విద్యా వ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదన్న సూచన కూడా ఈ తీర్పులో ఉంది. అయితే ఇది కేవలం తమిళనాడు గవర్నర్ విషయంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందనేది న్యాయ నిపుణుల అభిప్రాయం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు, ఫెడ రల్ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ వ్యవహార శైలి మారకపోతే, ప్రజాస్వా మ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దిగజారే ప్రమాదం ఉంది. గవర్నర్ ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, రాజ్యాంగ ప్రమాణాలను గౌరవించే వ్యక్తిగా ఉండాలన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడైన సందేశం. ఈ గవర్నర్ల వివాదమనేది మన తెలుగు నేలను కూడా గతంలో ఆవహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఎపి, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటి వరకు పనిచేసిన గవర్నర్లలో అత్యంత వివాదాస్పదుడు రామ్‌లాల్, 1984లో ఎన్.టి. రామారావు ప్రభు త్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనుమతించిన గవర్నర్‌గా ఆయన చరిత్రలో నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ సారథ్యంలో ఇందిరా గాంధీ అయినా, నేడు బిజెపి సారథ్యంలో నరేంద్రమోడీ అయినా కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థే ఇబ్బందికరంగా మారింది. దాని పర్యవసానంగానే నేడు గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆయా ప్రభుత్వాల నేతృత్వంలో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయటం లేదు. దీనివల్ల గవర్నర్ వ్యవస్థ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగిస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విభేదాలకు దారితీస్తుంది. మోడీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకుని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్రమైన దాడి చేయడం 2014నుండి జరుగుతూనే ఉంది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, గోవా, కర్ణాటక, కేరళలో ఈ దాడులను చూశాం. గవర్నర్లకు రా జ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించు కుని వారు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. అందుకే గవర్నర్ పదవి వివాదాస్పదం కాకూడదంటే కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్న ది. రాజకీయ రంగంతో సంబంధం ఉన్న వ్యక్తిని కాకుండా ప్రజా పరిపాలనలో నిష్ణాతులైన వ్యక్తులను నియమించాలి. గవర్నర్ని నియమించే ముందు రాష్ట్రపతి సంబంధిత రాష్ట్రప్రభుత్వ సలహాలను తీసుకోవాలి. ప్రస్తుత రాజకీయాలలో క్రియాశీలకంగా ఉండని వ్యక్తిని నియమించాలని సూచించిన సర్కారియా, పూంచీ కమిషన్ సిఫార్సులను పాటించాలి. రాష్ట్రపతిని ఎలా అయితే తొలగించడానికి మహాభియోగ తీర్మానం ఉందో అలాంటి పద్ధతిని గవర్నర్ విషయంలో కూడా తీసుకురావాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలలో చొరబడి పెత్తనం చేయకుండా పెద్దరికంతో కేవలం సంతకాలకే పరిమితం చేయాలి. రాష్ట్రాల్లో విశ్వ విద్యాలయాల ఛాన్సలర్లుగా గవర్నర్లు ఉంటున్నారు. ఈ అధికారం వారికి రాజ్యాంగం కల్పించింది కాదు. ఈ అధికారాన్ని వారికి రాష్ట్ర శాసనసభలు, చట్టాలు కల్పించాయి. ఈ అధికారాన్ని కూడా గవర్నర్లు దుర్వినియోగం చేస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ దాడికి ఉపయోగించుకుంటున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ నిర్ణయాలను కేవలం కేంద్రం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ నిరాకరిస్తున్నారు. ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యం మీద దాడిమినహా మరేమీకాదు. గవర్నర్ల ద్వారా రాజ్యాంగంపై జరుగుతున్న ఈ దాడి సాధా రణంగా జరుగుతున్న దాడికాదు. మన లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని తిరగరాయడానికి ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న దాడి. అందువల్ల ఈ దాడిని ఇతర అంశాలతో సంబంధం లేకుండాచూడలేం. మన రాజ్యాంగంలోని అన్నిమౌలిక అంశాలమీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజా స్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ●



ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

సెనెకా



అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

ఆడమ్‌స్మిత్

# దోమకాటు కట్టడితో మలేరియా దూరం!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆడ అనాఫిలిస్ దోమకాటు వల్ల ప్లాస్మోడియం అనబడే పరాన్న సూక్ష్మజీవి మానవ రక్తంలోకి చేరి మలేరియా వ్యాధికి కారణం అవుతుంది. చికిత్సను అశ్రద్ధ చేయడం ప్రాణాంతకం కూడా కావచ్చు. ప్రపంచాన్ని వణికించిన ప్రాణాంతక వ్యాధుల్లో మలేరియా కూడా ఒకటి. నేటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మలేరియా వ్యాధి పేద బడుగు బలహీన వర్గాలను పట్టిపీడిస్తున్నది. ప్రాణాలను సైతం తీస్తున్నది. అధ్యయన వివరాల ప్రకారం ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 229 మిలియన్ల కొత్త మలేరియా కేసులు బయటపడుతున్నాయి. నేడు ఐరాస గుర్తింపు పొందిన మలేరియా రహిత దేశాల జాబితాలో జపాన్, యూఏఈ, శ్రీలంక లాంటి దాదాపు 45 దేశాలు సగర్వంగా కనిపిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో సైతం దాదాపు వందకు పైగా దేశాల 3.3 బిలియన్ల ప్రజలు మలేరియా అంచున కొట్టుమిట్టాడుతుండడం విచారకరం. ఆఫ్రికా దేశాల్లోనే 93 శాతం మలేరియా కేసులు, 94 శాతం మలేరియా మరణాలు నమోదు అవుతున్నట్లు అంచనా. ఐరాస నాయకత్వంలో 2007 నుంచి ప్రతి ఏటా25 ఏప్రిల్ రోజున ప్రపంచ మలేరియా దినం (వరల్డ్ మలేరియా డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 వరల్డ్ మలేరియా డే ఇతివృత్తంగా మలేరియా నిర్మూలన దిశగా కల్పిస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి మలేరియా వ్యాధి నిర్ధారణ, మెరుగైన చికిత్స, తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగ నిర్మూలన వంటి ఇతర విషయాల్లో వచ్చిన విప్లవాత్మక సానుకూల మార్పులతో మలేరియా నుంచి



ప్రజలను కాపాడడం తేలిక అయింది. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల మలేరియా వ్యాధిగ్రస్థులను కాపాడడంతో పాటు ఒక బిలియన్ ప్రజలకు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం విజయవంతంగా జరిగింది. ప్రపంచ దేశాలను జీరో మలేరియా దేశాలుగా ప్రకటించడానికి కావలసిన కృషి నిరంతరం కొనసాగుతున్నది. మలేరియా నిర్మూలన సదుద్దేశంతో ప్రపంచ దేశాలు వడివడిగా సరైన దిశలో అడుగులు వేయడం, మలేరియాను నియంత్రించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం ప్రణాళికాబద్ధంగా, శాస్త్రీయంగా జరుగుతోంది. మలేరియా కట్టడికి పౌర సమాజంతో పాటు ప్రభుత్వాలు కూడా నడుం బిగిస్తేనే ప్రయోజనం ఉంటుందని గమనించాలి. దోమల నిర్మూలన, పరిసరాల శుభ్రత, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్స, నిధుల కేటాయింపు, సామాన్య ప్రజలకు అవగాహన లాంటి చర్యలతో మలేరియా నియంత్రణ సుసాధ్యం కావడం మన అనుభవంలోకి వస్తున్నది. మలేరియా వ్యాధి లక్షణాల్లో జ్వరం, చలి వణుకు, చెమట, తలనొప్పి, అలసట, కండరాల కీళ్ల నొప్పులు, వాంతులు, రక్తహీనత, దగ్గు, కడుపు నొప్పి లాంటివి ఉన్నాయి. డిజిటల్, ఏఐ ఎంఎల్ యుగంలో వేగంగా దూసుకుపోతున్న నవ్య మానవుడు దోమకాటు కారణంగా వచ్చే మలేరియా కోరల్లో చిక్కుకోవడం సోచనీయం. దోమకాటు బారినపడకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు సోకినప్పుడు వెంటనే వైద్య చికిత్స తీసుకోవడం మన కనీస కర్తవ్యం. ఈ విషయంలో పౌరులు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ చర్యలు లాంటివి సమాంతరంగా జరిగితేనే భారతం మలేరియా రహిత దేశాల జాబితాలో చేరుతుందని తెలుసుకుందాం. ●

# అందరికి అందని ఆర్థికాభివృద్ధి

ఐ.ప్రసాదరావు

ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే ఐదోవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది అని ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత పాలకులు ఇకనైనా ప్రజల వాస్తవ పరిస్థితిని గమనించి, ఈ ఆర్థికాభివృద్ధిని బేరిజు వేసుకుని ముందుకు సాగడం ఉత్తమం. ఎందుకంటే ఇటీవల ప్రపంచవ్యాప్తంగా అనేక అంతర్జాతీయ సంస్థలు వివిధ అంశాలపై ప్రకటించిన అనేక ర్యాంకులు పరిశీలిస్తే, మన భారతదేశ వాస్తవ అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనపడుతుంది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల' సాధనలో మనదేశం 109వ స్థానంలో నిలిచింది. మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) లో 134వ స్థానం, సంతోష సూచికలో 126వ స్థానంలో, ఆకలి సూచిలో 105వ స్థానంలో, అవినీతిలో 96వ స్థానంలో, పోషకాహారలోపంలో 111వ స్థానంలో, మహిళా రక్షణలో 128వ స్థానంలో, మల్టీ డైమెన్షనల్ పావర్టీలో 126వ స్థానంలో, లింగ సమానత్వంలో 129వ స్థానంలో, తలసరి ఆదాయంలో 124వ స్థానంలో, అక్షరాస్యత రేటు 80 శాతం లోపు, నిరుద్యోగం దాదాపు 5శాతంతో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో భారత్ ఐదోవ ఆర్థిక వ్యవస్థగా మారటం వల్ల భారతదేశానికి ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలకు కలిగిన ప్రయోజనం ఏమిటి? ఇది మన అందరిని వెంటాడుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నకు బదులేది? నేటి పాలకులు సమాధానం చెప్పాలి. ఇక నేటికీ భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అనేక విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, మౌలిక సదుపాయాలు లేక విలవిలలాడుతున్నారు. దాదాపు ప్రపంచంలోనే ప్రాముఖ్యత కలిగిన వంద విశ్వ విద్యాలయాల్లో మనదేశం నుంచి ఒకటి లేకపోవడం గమనార్హం. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి అవుతున్నా, నేటికీ వివిధ ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు సుమారు 70 కోట్ల మందికి పంచుతూ, కనీసం ఒకపూట భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతూ, పేద మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుంది. ద్రవ్యోల్బణం మరింత పెరిగింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మండుతున్నాయి. ఎక్కడ చూసినా నిరుద్యోగం తాండవిస్తుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలులేక వలసల భారతంగా ఉంది. ఇటువంటి



పరిస్థితుల్లో దేశం త్వరలో 'మూడో ఆర్థిక వ్యవస్థగా' మారినా ఎవరికి లాభం? కేవలం ఈ అభివృద్ధి అంతా కొందరి బడా పారిశ్రామికవేత్తలు, సంస్థలకు చెందినదిగా గుర్తించాలి. కార్పొరేట్ వ్యక్తుల అభివృద్ధే దేశాభివృద్ధిగా చెబుతూ పాలకులు ప్రజలను నమ్మించడం ఇకనైనా మానాలి. దేశానికి అన్నం అందించే అన్నదాతలు ఆర్తనాదాలు పాలకులకు వినబడడం లేదు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు కనపడటం లేదు. కేవలం నాలుగురహదారులు, ఆరువిమానాశ్రయాలు, పదంతస్తుల ఆకాశహార్మ్యాలు నిర్మించి, యాభై, డెభై అడుగుల విగ్రహాలు, సందర్శించే దేవాలయాలు, ఆకర్షించే కుంభమేళా వంటివి చేయడం ద్వారా దేశంలో పేదరికం తగ్గుతుందా? పాలకుల్లారా ఆలోచన చేయండి. ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ద్వారా వాస్తవాలు ఎల్లకాలం దాచలేరు. గతంలో 8శాతం, 9శాతం ఉన్న జిడిపి, నేడు 5 నుంచి 6 మధ్య కదలాడుతుంది అని గ్రహించాలి. ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలతో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇకనైనా పాలకులు పారిశ్రామిక రంగానికి, వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. గతంలో కంటే కొన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినా, కీలక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరంఉంది. 'చైనా'వలే స్వయంసమృద్ధి సాధించేందుకు కృషి చేయాలి. విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి. నినాదాలు కాదు సరైన నిర్ణయాలు తీసుకోవడం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకు పోకుండా, దేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. కుల, మత, వర్గ, భాషా, లింగ వివక్షతలు తొలగించడానికి కృషి చేయాలి. భారత రాజ్యాంగ ఆశయాలు ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక విధానానికి అనుగుణంగా పాలన చేయాలి. అంకెలు, సంఖ్యలు చూసి మురిసిపోవడం మానాలి. వాస్తవంగా దేశ ప్రజలు తలసరి ఆదాయంపెరిగి, ఆయురారోగ్యాలతో, సంతోషంగా 'ఫిన్లాండ్' వలే ఉండే విధంగా చూసుకోవాలి. వికసిత భారత్, వికసితఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంటే దేశ ప్రజలు అందరూ సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. అంతేకాని కొందరు బడా పారిశ్రామిక సంస్థలు, వేత్తలు, కార్పొరేట్ వ్యక్తుల బిలియనీర్ల సంపదే, దేశ అభివృద్ధి అని నమ్మి, దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారింది అని చెప్పి మురిసి పోవడం చాలా ప్రమాదకరం అని గ్రహించాలి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు 'దేశ ప్రజలు అందరి అభివృద్ధే, దేశాభివృద్ధి' అని నమ్మి ముందుకు సాగడం ఉత్తమం. ●

# ప్రజావాక్కు



### ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

ఏప్రిల్ 22వ తారీఖున లష్కర్ ఇ తోయిబా అనే పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదసంస్థ కాశ్మీర్‌లోని పెహల్గామ్ వద్ద విహారయాత్ర కొచ్చిన వారిపై సైనిక దుస్తులు ధరించి విచ్చలవిడిగా కాల్పులు జరపడం వలన కడపటి వార్తలందే నాటికి30మంది చనిపోగా కనీసం20 మందికి గాయాలయ్యాయి. అందులో వారం క్రితం వివాహమైన దంపతుల్లో భర్త చనిపోవడం హృదయాలను ద్రవించి వేసింది. ముస్లిములు కాదని నిర్ధారించుకుని మరీ చంపారు. ఉగ్రవాదులు గతంలో ఎన్నోసార్లు దాడి జరిపి అనేక అమాయక ప్రాణాలనుతీసారు. పార్లమెంటు, అక్షర్ ధామ్, పుల్వామా మొదలైన ప్రదేశాలలో ఈ ఉగ్రవాదుల దాడిని చవి చూసాం. ఇంకెంత కాలం ఉపేక్షిస్తూ ఉంటాము. పెహల్గామ్‌లోజరిగిన మారణ కాండ తహావ్వూర్ రాణా అనే ముంబాయిలో పేలుళ్ళ సూత్రధారిని అమెరికా నుండి భారత్ రప్పించి విచారణ జరుపుతుండడమే కారణమని పుకార్లు కూడా వచ్చాయి. ఉగ్రవాదులను వదలి పెట్టబోమని మోడి హెచ్చరించారు. ఏం చేస్తారో, ఎలా చేస్తారో వేచి చూద్దాం.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సామాజిక శాంతితోనే అభివృద్ధి

దేశంలో న్యాయం అందరికి సమానంగా అందాలి. కాని ఉన్న నిజంలో మాత్రం తేడా స్పష్టంగా కనిపిస్తుంది తూర్పు మధ్య భారత్‌ల్లో ఉన్న ఆదివాసుల నుండి పశ్చిమలో ఉన్న దళితుల వరకు మైనారిటీల వరకు ఈ తేడా స్పష్టంగా చూడొచ్చు. దేశంలో 20 శాతం కేసులలో అసలు ట్రయల్ కూడా స్టార్ట్ చేయకుండా జైల్‌లో మగ్గిపోయేట్టు చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ 20 శాతం కేసులు కూడా దాదాపుగా దళిత ఆదివాసీలవి మాత్రమే అంటే అతిశయోక్తి లేదు.

-భారత అవినాష్, జనగామ

### చెట్లను పెంచాలి

మనదేశంలో ఏడుగురికి ఒక చెట్టు ఉండాల్సి ఉండగా ఏడువందల మందికి ఒకటి ఉంది. దీన్ని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఎంతదారుణంగాఉందో అందరూ ఊహించుకోవాలి. ఇకనైనా పర్యావరణ పరిరక్షణకోసం పచ్చదనాన్ని పెంపొందించడం కోసం అందరూ చెట్లను పెంచాలి.

-ఎన్.రాజేష్, హైదరాబాద్

### పాప పుణ్యాలు

పాప పుణ్యాలు కృతాయుగం, త్రేతాయుగాల్లో ఉన్నంత మంది మంచివారు. పుణ్యాత్ములు. కలియుగంలో ఉండరు పాపాలు, మోసాలు, అక్రమాలు, అన్యాయాలు చేసేవారే అధికం. అందుకే కలిగియుగాన్ని పాపాలయుగం అని అంటుంటారు. పాపాలు, మోసాలు, చేసి వాటిని పోగొట్టుకోవడానికి తీర్థయాత్రలు చేసూనతగుళ్లు, గోపురాల చుట్టూతిరుగుతూ నదుల్లో మునక వేస్తుం టారు. తిరిగివచ్చాక మళ్లీ పాపాలుచేస్తూ సంపాదించిన పుణ్యాన్ని పోగొట్టుకుంటుంటారు. ఇలాంటి వారేకాక శివమాల, అయ్యప్ప మాలవేసుకుని 40రోజుల పాటు నిష్టగా ఉండేవారు దీక్ష పూర్తయిన మరునాటి నుంచే తమకు పూర్వం ఉన్న వ్యసనాలను కొనసాగిస్తుంటారు. ఇలాంటివారు ఎందరో. అయితే నీతి నిజాయితీలతో తమవృత్తి వ్యాపారాలను నిర్వహిస్తూ పేదలకు సాయంచేస్తూ ఆదర్శంగా జీవించటమే ఉత్తమం.

-మిథునం, హైదరాబాద్

### దడ పుట్టిస్తున్న సుంకాలు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాలు ప్రపంచ దేశాలకు దడ పుట్టిస్తున్నాయి. చిన్న చిన్న కారణాలు చూపి వీసాలు, వగైరా రద్దు చేయడానికి వెనుకాడడం లేదు. వ్యాపారులు, విద్యార్థులుఉద్యోగులపై ఆంక్షల పంజా విసురుతున్నారు. అక్కడ మనవారి పరిస్థితి గందరగోళంగా ఉంది. ట్రంప్ 2.0 హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. అగ్రరాజ్యం గట్టి నిర్ణయాలతో స్థానికులకు కూడా కష్టాలు తప్పడం లేదు. పెద్దన్న దేశం ఆర్థికంగా బలోపేతం కావడానికి భారతీయుల పాత్ర మరువలేనిది. చాలా సంస్థలకు, యుద్ధాలతో సర్వం కోల్పోయిన వారికి, పేద దేశాలకు అదించే నిధులు హఠాత్తుగా నిలిపివేశారని తెలుస్తుంది. అదే జరిగితే ఆకలి, కేకలు ఇంకా ఎక్కువయ్యే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

### ప్రార్థనా సమయంలో మెసేజ్ ఇవ్వాలి

విద్యార్థులకు వచ్చే విద్యాసంవత్సరం ప్రార్థనాసమయంలో ప్రతిరోజు ఒక సందేశాత్మకమైన విషయం చెప్పడానికి విద్యా శాఖఆదేశాలు జారీచేయాలి. అందుకోసం ప్రణాళిక రూపొందించాలి. జాతీయ, అంతర్జాతీయ విద్య, ఉద్యోగ, రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సామాజిక, సంస్కృతిక, విజ్ఞానం వంటి అంశాలను విద్యార్థులు తెలుసుకోవడానికి ఒక టీచర్ లేదా ఒక లెక్చరర్‌ను నియమించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పోలవరానికి మేలో విదేశీ నిపుణుల బృందం

## - కీలకాంశాలపై నిర్ణయాల వెల్లడి

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను విదేశీ నిపుణుల బృందం మరోసారి వచ్చే నెలలో పరిశీలించనుంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి మార్గదర్శనం చేసేలా కేంద్ర జల్‌శక్తి శాఖ విదేశీ నిపుణులను నియమించిన సంగతి తెలిసిందే. నిపుణులు చార్లెస్ రిచర్డ్ డొన్నెల్లీ,డగ్లస్ హించ్‌బెర్గర్,బ్రియాన్ పాల్,డి.సిస్కోలతో కూడిన ఈ బృందం మే 4 నుండి 8 వరకు ప్రాజెక్ట్‌ను పర్యటించనుంది. ఈ సందర్భంగా గ్యాప్-1 ప్రధాన డ్యాం ఆకృతులు ఖరారవుతాయని భావిస్తున్నారు. ఇప్పటికే దీని ఆకృతులు సిద్ధం చేసి పోలవరం అథారిటీ ద్వారా కేంద్ర జలసంఘానికి పంపారు. వీటిపై లోతుగా చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. డయాఫ్రం వాల్ నిర్మించే చోట కొంత మేర బంకమట్టి రీచ్ ఉంది. అక్కడ భూ స్థితిని మెరుగుపర్చాలా లేదా అన్న అంశంపై డిజైన్ కన్సల్టెన్సీ ఆఫ్రి కొన్ని ప్రతిపాదనలు చేసింది. వీటిపై నిపుణుల బృందం నిర్ణయం తీసుకోనుంది. బీ-ఈ ప్రాజెక్ట్‌లో కీలకమైందిగ్యాప్-2 ప్రధాన డ్యాం నిర్మాణం.డయాఫ్రం వాల్ నిర్మించాక ప్రధాన డ్యాం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే డయాఫ్రం వాల్ నిర్మిస్తూనే,సమాంతరంగా ప్రధాన డ్యాం రెండో భాగం కట్టేందుకు ఇప్పటికే నిపుణుల బృందం అంగీకరించింది.నవంబరు నుండి గ్యాప్-2 ప్రధాన డ్యాం నిర్మించాలన్న ఆలోచనతో ఉన్నారు. దీని ఆకృతులపై నిపుణులు చర్చించనున్నారు.

# రాకెట్ కేంద్రానికి రక్షణ పెంపు



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 24 ప్రభాతవార్త** పెహల్‌గామ్ కాల్పుల నేపథ్యంలో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు కూడా భద్రత పెంచారు. ఇండియా, పాకిస్తాన్ సరిహద్దుల్లో జరుగుతున్న సంఘటనలతో దేశంలోని ముఖ్యమైన ప్రదేశాల భద్రతపై కేంద్రప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా శ్రీహరికోట రాకెట్ కేంద్రం తీరప్రాంతంతో పాటు ప్రధాన గేట్ల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. సిఐఎస్ఎఫ్ దళాలు, తీరప్రాంత గస్తీ దళాలు కంటికి రెప్పలా అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని కాపాడుకుంటున్నాయి. మరోవైపు షార్‌లో ఒకేసారి నాలుగు రాకెట్లను జూలైలోగా ప్రయోగించడానికి ఇస్రో సిద్ధమైంది.

# తిరుమల సమాచారం

## తిరుమలలో విరాళంగా ఎలక్ట్రిక్ స్కూటర్



**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడికి ఓ దాత ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళమిచ్చాడు. మహా రాష్ట్రకు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఉపాధ్యక్షుడు దుర్గేష్ గుప్త 1.40లక్షల రూపాయలు విలువైన స్కూటర్‌ను టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథంకు అంద జేశారు.ఆలయ అవసరాలకు ఈ వాహనం వినియోగించనున్నారు.

## ఆన్‌లైన్ దర్శన టిక్కెట్లుకు విశేష స్పందన

**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాత వార్తప్రతి నిధి:** మూడునెలల ముందుగానే ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లకు విశేష స్పందన వస్తోంది. గురువారం విడుదల చేసిన దివ్యాంగులు, వయోవృద్ధులు ఉచిత దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాల టిక్కెట్లు విడుదలైన కొన్నినిముషాల్లోనే అన్నీ బుక్‌అయ్యాయి.

రోజుకు వెయ్యివరకు ప్రత్యేక దర్శనాలు, రోజుకు 25వేల వరకు ఎస్ఇడి దర్శనాలు టిక్కెట్లు నెలకు సంబంధించి విడుదల చేశారు.

## శ్రీవారి సుప్రభాతసేవలో మీనాక్షిచౌదరి



**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం వేకువజామున సుప్రభాతసేవలో సినీనటి మీనాక్షిచౌదరి పాల్గొన్నారు. ఆలయంలోనికి చేరుకుని సేవ అనంతరం దేవదేవుని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## యూట్యూబ్‌లో అన్నమయ్య సంకీర్తనలు



**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాత వార్తప్రతినిధి:** పదకవితాపితా మహుడు తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలను ప్రజలందరికీ, ముఖ్యంగా యువతకు యూట్యూబ్‌ద్వారా చేరువచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పరిష్క రించబడిన అన్నమయ్య సంకీర్త నలను ఎస్వీబిసి యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు అంద ుబాటులోకి తీసుకురావాలన్నారు.ఇందుకోసం నిపుణులతో కమిటీని ఏర్పాటుచేసి వారి సలహాలు, సూచనలతో వేగవంతంగా సంకీర్తనలను యూట్యూబ్‌లో ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవిలో తిరుమల ఆలయంతోబాటు స్థానిక ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేయాలన్నారు. ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో ఇఒ శ్యామలరావు కూలంకుషంగా చర్చించారు.గురువారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలో జరిగిన ఈ సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ఎస్‌ఎసిఎఒ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో సిసికెమెరాలు




**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కాశ్మీర్‌పహల్గామ్‌లో ఉగ్రదాడులతో ఏడుకొండలపై భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందులో బాగంగా ఇప్పటికే తిరుమలలో 4వేల వరకు సిసి కెమెరాలు అన్ని చోట్లా ఉన్నాయి. ఇంకా నూతనంగా నిర్మించిన అతిదిగృహాలు, పిఎసి 5, ,రింగురోడ్డు పరిసరాల్లో అత్యవసరంగా సిసికెమెరాలు అమర్చుతున్నారు. కొండకు వస్తే చీమచిటుక్కుమన్నా క్షణాల్లో కనిపెట్టేలా నిఘాను అప్రమత్తం చేస్తున్నారు.

తిరుమలలో సుదర్శన్ యాత్రికుల వసతి సముదాయం వద్ద ఆక్టోపస్ బలగాలు మాక్‌డ్రిల్ చేపట్టాయి.

# బిసి స్టడీ సర్కిల్ ద్వారా డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

## కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తపతవనిధి:** బీసీ స్టడీ సర్కిల్ ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులందరికీ ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇందుకోసం శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య యాప్ రూపొందించామని, ఈ యాప్ ద్వారా 24 గంటల పాటు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతూ, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై మొదట సంతకం చేశారన్నారు. డీఎస్సీ ద్వారా అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు బీసీ అభ్యర్థులే సాధించాలన్నది లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. 26 జిల్లాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించామన్నారు. ఈ కేంద్రాల ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఈ శిక్షణా కాలంలో నెలకు రూ.1500ల స్టయిఫండ్ తో పాటు మరో రూ.1000ల పుస్తకాల కొనుగోలుకు అందజేశామన్నారు. .ఆన్‌ఆఫ్ లైన్ లో కోచింగ్ కు పొందలేని గృహిణులు, సుదూర ప్రాంతవాసులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారితో ఆర్థికంగా ఉన్న వెనుకబడిన వారికి లబ్ధి కలిగే ఆన్ లైన్ కోచింగ్ ప్రారంభించినట్లు మంత్రి సవిత తెలిపారు. దరఖాస్తు చేసుకున్న బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల ందరికీ ఉచిత కోచింగ్ అందజేస్తామన్నారు. ప్రస్తుతం 3,189 మంది దరఖాస్తులొచ్చాయన్నారు. ఇంకెంతమందైనా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్ అందజేస్తామన్నారు.

# సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ

### కూటమి ప్రభుత్వం ప్రజలను భ్రమలో పెడుతున్నది

### - వైఎస్సార్సీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** సంపద సృష్టి తక్కువ అప్పులు ఎక్కువఅంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఏపీ మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు.అప్పు.. సంపద పరిస్థితి ఏంటి..? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేంద్రంలో మద్దతు ఉంది అని చెప్పుకుంటున్నారు.ఎటువంటి మార్పు లేదు అని ఆయన దుయ్యబట్టారు. అప్పు అంత ఉంది.. ఇంత ఉందని ఎవరు నోటికి ఏదోస్తే అది చెప్తున్నారు.. మట్కా లెక్కల మాదిరి అప్పు లెక్కలు మాట్లాడుతున్నారు అని ప్రజలు అంటున్నారన్నారని బుగ్గన అన్నారు. సంపదను సృష్టిస్తామని చెబుతుంటే అనుభవం గల నేతలని ప్రజలు వారిని నమ్మారు అని ఆయన పేర్కొన్నారు.

# టిటిడిలో శాశ్వత ఉద్యోగాలు భర్తీచేయాలి

## - మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్

**తిరుపతి,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో 1991లో 2,800మంది ఎన్ఎంఆర్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం ఒకజిఒతో శాశ్వత ఉద్యోగులుగా మార్చారని, అదే కూటమి ప్రభుత్వం శాశ్వత ఉద్యోగాలు భర్తీచేయాలని కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకుడు, మాజీకేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. అలిపిరి నుండి పేరూరు వరకు ఉన్న 400 ఎకరాలు టిటిడి స్థలాల్లో టిటిడి ఉద్యోగులు, అధికారులు, అర్చకులు ఐదు సెంట్లు ఇంటిస్థలాలుఇవ్వాలని ఆయన సూచించారు.ఎన్ఎంఆర్‌లందరినీ శాశ్వత ఉద్యోగులుగా జిఒ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఉదయం తిరుపతి టిటిడి పరిపాలనభవనం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. టిటిడిలో అన్యమత ఉద్యోగులను పంపేస్తున్నారని, దీనికి ట్రంప్ అమెరికాలో ఉన్న హిందువులును తరిమేస్తున్నాడని వ్యంగ్యాస్త్రాలు వేశారు.జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.లడ్డూల కల్తీరగడ, గోవుల మరణాల రగడ కాదని, తిరుమలలో అంగళ్ళు ఎస్సీలకు కూడా ఇవ్వాలన్నారు.

# ముంబయి నటి కేసులో ఆంజనేయులు కస్టడీ కోరుతూ సిఐడి పిటిషన్

**విజయవాడ ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబయి సినీ నటి కాదంబరీ జెత్వానీపై కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను కస్టడీకి ఇవ్వాలని సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ముంబయికి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీపై తప్పుడు కేసు పెట్టించి అక్రమంగా అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసిన కేసులో ఏ2గా ఉన్న పీఎస్ఆర్ ఆంజనేయులను సీఐడీ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు విజయవాడ సీఐడీ కోర్టు మే 7 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అనంతరం ఆయన్ని విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు. ఈ నేపథ్యంలో సీఐడీ తాజాగా ఆయన్ని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఓ పారిశ్రామికవేత్తను అత్యాచార కేసు నుంచి బయట పడేసేందుకు అప్పటి సీఎం జగన్ హయాంలో సీఎంవో కేంద్రంగా నాటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ తదితరులతో కలిసి ఫోర్జరీ దస్త్రం ఆధారంగా తనపై అక్రమ కేసు పెట్టి వేధించారని కాదంబరీ జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న ఆంజనేయులను సీఐడీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు.

## పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు జూన్ 1న తుది పరీక్ష..

**విజయవాడ ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జూన్ 1న తుది రాతపరీక్ష నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. విశాఖ, కాకినాడ, గుంటూరు , కర్నూలు, తిరుపతిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జూన్ 1న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాతపరీక్ష నిర్వహించనున్నారు. 2023 జనవరిలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షకు 4.59 లక్షల మంది హాజరుకాగా మొత్తం 95,208 మంది అర్హత సాధించారు. వీరికి 2024 డిసెంబరులో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 38,910 మందినెగ్గారు. వీరందరికీ జూన్ 1న రాత పరీక్ష నిర్వహించనున్నారు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెల్లడించింది.

# తిరుమలకు హైఅలర్ట్‌లోనూ అన్యమత వాహనం




**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూకాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రదాడితో తిరుమల,తిరుపతి క్షేత్రాలు హైఅలర్ట్‌గా ప్రకటించిన నేపద్యంలో నాలుగంచెల తనిఖీలు జరుగుతున్నా ఓ అన్యమత దేవుడి బొమ్మ, అన్యమతపేర్లు ఉన్న వాహనం ఏకంగా అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని గురువారం సాయంత్రం తిరుమలకు వచ్చింది. తిరుమలలో కౌస్తుభం ప్రాంతంలో అన్యమత దేవుడి బొమ్మ,పేర్లు కర్నాటకకు చెందిన భక్తుల కారులోపల, పైన ఉన్నా అలిపిరిలో భద్రత సిబ్బంది గుర్తించలేని దుస్థితిగా మారింది. టోల్‌గేట్ దాటుకుని తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ దాటుకుని ముందుకు రావడంతో ఇప్పుడు భద్రతలోని డొల్లతనాన్ని ప్రస్ఫుటం చేసింది. అన్యమత గుర్తుతో ఉన్న కారు తిరుమలలో సాయంత్రం వరకు యధేచ్ఛగా తిరగడంతో కొందరు భక్తులు గమనించి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల,తిరుపతిలో చిన్నపాటి లోపాలను గుర్తించలేకపోతే ఎవరైనా ప్రమాదవశాత్తు తెలియని ముఖాలతో, పేర్లు,వేషం మార్చుకుని కొండకు వస్తే పరిణామాలు ఏంటనే ఆందోళన వెలిబుస్తున్నారు. అలిపిరిలో ఆ సమయంలో తనిఖీ చేసిన సిబ్బందిని ఇంటికి పంపితే భయం ఉంటుందని, ఇలాంటివి పునరావృతం కావనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ లో ఎస్వీయూకు స్థానం


**తిరుపతి విద్య ఏప్రిల్ 24 ప్రభాత వార్త** ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ సంస్థ ఆసియాలోని ఇంటెన్సివ్ విశ్వవిద్యాలయాలను పరిశోధించి అత్యంత సమగ్రమైన అంచనాలతో ర్యాంకులు ప్రకటించింది.తన 2025 ఎడిషన్లో 35 దేశాలలో 853 వర్సిటీలలో బోధన, పరిశోధన నాణ్యత, విజ్ఞాన పంపిణీ, అంతర్జాతీయ దృక్పథం వంటి కీలక సూచికల ఆధారంగా మూల్యాంకన చేశారు. అందులో భాగంగా ఎస్వీయూ పనితీరును అంతర్జాతీయ ఔట్లుక్లో 29.2, పరిశోధన నాణ్యతలో 25.0,పరిశ్రమ నిశ్చయతో 25.6, పరిశోధనవాతావరణంలో 14.1,బోధనలో 43.5 వంటి కొలమానాల ఆధారంగా పాయింట్లను కేటాయించి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును అందించింది.ఈ సందర్భంగా వీసీ సీహెచ్ అప్పారావు మాట్లాడుతూ ఎస్వీయూ దిటైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ విడుదల చేసిన ఆసియా ర్యాంకింగ్స్లో వర్సిటీ 600 ప్లస్ బ్యాండ్ను చేరుకుని రాష్ట్రంలో తన ప్రతిభను మరో సారి చాటిందన్నారు.

# పుట్టపర్తిలో ఘనంగా బాబా ఆరాధన మహోత్సవం

**శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్య సాయి బాబా 14వ ఆరాధన మహోత్సవం గురువారం పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో ఘనంగా జరిగింది. తొలుత ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మండపంలో సంగీత కళాశాల అధ్యాపకులు సంప్రదాయ సంగీత కచేరిని నిర్వహించారు. అనంతరం ప్రేమ ప్రవాహిని అను సత్యసాయి రథాలను, పోస్టర్లను ట్రస్టు సభ్యులు ప్రారంభించారు. అనంతరం ట్రస్టు సభ్యులు ఎస్.ఎస్.నాగానంద్, నిమిష్ పాండేలు మాట్లాడుతూ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. హిల్ వ్యూ స్టేడియంలో జ్యోతి ప్రజ్వలన తరువాత వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాదములతో పాటు మహిళలకు చీరలు పురుషులకు ధోతీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ, శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. సత్య సాయి చూపిన సేవా మార్గంలోనే ట్రస్టు ఎప్పటికీ పనిచేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సెంట్రల్ ట్రస్ట్‌తో ప్రభుత్వం సమన్వయంతో పనిచేసుకొని పుట్టపర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ కె.చక్రవర్తి, ట్రస్టు సభ్యులు మనోహార్ శెట్టి, ఐ.ఎస్.ఎన్ ప్రసాద్, జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఆరాధన మహోత్సవాలకు విచ్చేయు అశేష భక్తులకు పలువురు సేవా నిరతితో చిత్రావతి రోడ్డు, గోకులం, ప్రశాంతి గ్రామ్, కూడలలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

# అలిపిరిలోని సప్తగిరి తనిఖీకేంద్రంలో అడుగడుగునా భద్రతా లోపాలే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల భద్రతపై కేంద్ర,రాష్ట్ర నిఘావర్గాలు దృష్టి పెట్టాయి. నిత్యం లక్షలాదిమంది యాత్రికులు దేశం నలుమూలల నుండి పలు రకాలుగా ఏడుకొండలకు చేరుకొంటున్నారు. ఇలా వస్తున్న వారిలో ఎవరు, ఏమిటనేది స్పష్టంగా కనిపెట్టే వ్యవస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పటికీ అలిపిరి తనిఖీ కేంద్రంలో ఏర్పాటుచేయలేకపోతోంది. యాత్రికులు వస్తున్న వారిపై నిశితంగా గమనించే ఈ అధునాతన "ఫేస్‌చెక్"ద్వారా గుర్తించే విధానం అందుబాటులోకి తీసుకురాలేకపోతున్నారు. ఫేస్‌రికగ్నేషన్ కెమెరా వ్యవస్థ ఉంటే నిందితులు, నేరస్థులు, తీవ్రవాదులు, ఉగ్రవాదులు,దోపిడీదొంగల్ని సులభంగా గుర్తించడానికి వీలుంటుంది. దేశంలోనేగాక ఇతర దేశాల్లోనూ ఏదేని ఊహించని హింసాత్మక సంఘటనలు జరిగినా, పర్యాటక,పుణ్యక్షేత్రాల్లో దాడులు చేసినా దాని ప్రభావం అందరి కళ్ళు ముందుగా తిరుమలక్షేత్రంపైనే పడుతుంది. అంతటి ప్రాధాన్యత ఉన్న హిందూ పుణ్యక్షేత్రంకు వస్తున్న భక్తుల రక్షణతో బాటు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయ భద్రతను మరింతగా పటిష్టంచేస్తూ క్షణాల్లో భద్రత వ్యవస్థ అలర్ట్ అయ్యేలా చూడాల్సి ఉంటుంది. తిరుమలకు ప్రధాన ప్రవేశద్వారమైన తిరుపతి అలిపిరి సప్తగిరి తనిఖీకేంద్రానికి ముందు వచ్చే అలిపిరి గరుడ ఆర్చి ప్రవేశ ద్వారం, ఆ తరువాత దీనికి కొంత పక్కనే భక్తుల కాలినడక మార్గం ఉంది. ఇవన్నీ దాటుకుని వస్తే సప్తగిరి తనిఖీ కేంద్రం (అలిపిరి టోల్‌గేట్)లో 12 వరుసల ప్రవేశ మార్గాలు ఉన్నాయి.. ఈ మార్గాల్లో విఐపిలతోబాటు యాత్రికుల వాహనాలు తనిఖీ చేసుకుని కొండకు వచ్చేలా 8వరుసలు, రెండు వరుసలు ద్విచక్రవాహనాలకు, మూడువరుసలు ఆర్టీసి బస్సులకోసం నిర్వహిస్తున్నారు. ఇక్కడ




తెల్లవారుజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు నిరంతరాయంగా వాహనాల తనిఖీలతో బాటు యాత్రికులను,లగేజీలను నిశితంగా తనిఖీ చేస్తుంటారు. ఇందుకోసం టిటిడి సెక్యూరిటీ సిబ్బందితోబాటు ఎస్‌పిఎఫ్,ప్రైవేటు సెక్యూరిటీ, విశ్రాంత సైనికోద్యోగులు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తుంటారు. తనిఖీ కేంద్రం పూర్తిగా అలిపిరి ఏవిఎస్ఒ(సివి హోదాలో విజిలెన్స్ అధికారి) పర్యవేక్షణలో ఉంటుంది. యాత్రికులు తెచ్చే ప్లాస్టిక్ నీళ్లసీసాలు, తమలపాకులు, హాన్స్,ధూమపానం ప్యాకెట్లు లాగేయడం తప్ప ప్రమాదమైన వస్తువులు తెచ్చినా పట్టుకోవడం లేకపోతోంది. దేశవిదేశాల నుండి వచ్చే భక్తులు,యాత్రికులు తిరుమలకు చేరుకోవడానికి తిరుపతి అలిపిరి ప్రవేశద్వారం ప్రధానమైంది. ఇక్కడ సప్తగిరి తనిఖీ కేంద్రం మరో ముఖ్యమైన టోల్‌గేట్. టిటిడి భద్రతా సిబ్బంది ఇక్కడ వాహనాల తనిఖీ చేస్తుంటారు. అలిపిరి టోల్‌గేట్ దాటుకున్న తరువాతనే తిరుమలకు చేరుకోవడం సాధ్యమవుతుంది. టిటిడి సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది, విజిలెన్స్,ఎస్‌పిఎఫ్ సిబ్బంది 300మంది వరకు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో అడుగడుగునా భద్రతా లోపాలు కొట్టొచ్చినట్లు ప్రస్ఫుటమవుతున్నాయి. ఇటీవల ఏకంగా తిరుమలకు మద్యం బాటిళ్ళు తీసుకురావడం, ఏకంగా తిరుమల బాలాజీనగర్‌లో బెల్ట్‌షాపు తరహాలు మద్యం బాటిళ్ళు పట్టుబడటం, డ్రోన్‌కెమెరాలతో కొండకు చేరుకోవడం, అన్యమతానికి చెందిన దేవుళ్ళ బొమ్మలతో, జెండాలతో, పుస్తకాలతో తనిఖీ కేంద్రంలో తూతూమంత్రంగా తనిఖీలు చేసి పంపడం జరుగుతుంది. ఇంతటి పెద్దపెద్ద వస్తువులనే తనిఖీ సిబ్బంది కనిపెట్టలేని దుస్థితిలో ఉండటం ఆందోళనకరం.ఇవన్నీ అలిపిరి తనిఖీ కేంద్రంలో నిఘా వైఫల్యాలను కొట్టొచ్చినట్లు తేల్చింది. ఇదే సమయంలో ఏకంగా ఇన్‌ఛార్జి సివిఎస్ఒ హర్షవర్ధన్‌రాజు కూడా అలిపిరి తనిఖీ కేంద్రంలో రెండుగంటలు పాటు వాహనాల తనిఖీ, లగేజీ సామాగ్రి ఎలా తనిఖీ చేస్తున్నారనేది గమనించారు. ఎస్‌పిఎఫ్ సిబ్బంది నిర్దేశిత సమయంకంటే అదనంగా విధులు నిర్వహిస్తుండటంతో తనిఖీలపై పట్టులేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తిరుమలకు 90వేలమంది వరకు భక్తులు దేశం నలుమూలల నుండి రోజు చేరుకొంటుండగా అందులో 20వేలమంది వరకు యాత్రికులు తమతమ సొంత వాహనాల్లో వస్తున్నారు. మిగిలిన 40వేలమంది వరకు యాత్రికులు ఆర్టీసి బస్సులపై ఆధారపడుతున్నారు. ఇలా రోజుకు నాలుగువేల వరకు యాత్రికుల వాహనాలు,మరో 2వేల వరకు ద్విచక్రవాహనాలు (యాత్రికులు,స్థానికులు, టిటిడి ఉద్యోగులు)అలిపిరి తనిఖీ కేంద్రం మీదుగానే కొండకు చేరుకోవాల్సి ఉంటుంది. రద్దీ ఎక్కువైన సమయాల్లో అలిపిరిలో వావాహనాల తనిఖీతోబాటు లగేజీల తనిఖీలు ఏదో నామమాత్రంగా చేసి పంపుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. దీనివల్ల యాత్రికులు ఎవరు,ఎలాంటి వారు, వారి స్వభావం కనిపెట్టే పరికరాలు కూడా లేవు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఆరోగ్య కరమైన జననానికి పౌష్టి కాహారం ముఖ్యం

## శాసనసభ ఉప సభాదిపతి రఘురామకృష్ణం రాజు

**భీమవరం (ఆకివీడు) ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :** పౌష్టికాహారం, ప్రశాంతతో మంచి ఆరోగ్యమైన బిడ్డ జన్మానికి తోడ్పడతాయని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘు రామకృష్ణంరాజు అన్నారు. గురువారం ఆకివీడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మహిళా అభివృద్ధి స్త్రీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడా పౌష్టికాహార పక్షోత్సవాల్లో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సినీ నటులు రావు రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘు రామకృష్ణంరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, తల్లి ద్వారా బిడ్డకు అందుతుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. గర్భిణీలు, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నాయన్నారు. గర్భిణీ సమయంలో మంచి విశ్రాంతితో పాటు, శ్రావ్యమైన సంగీతాన్ని వినడం, దైవచింతనను కలిగి ఉండటం మంచి ఆరోగ్యవంతమైన బిడ్డలు జన్మించడానికి దోహదపడుతుందన్నారు. ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిని లక్షలాది రూపాయలను ఖర్చుచేసి అభివృద్ధి చేయడం జరిగిందని, దురదృష్టవశాత్తు ప్రసూతి వైద్యులు లేకపోవడం చాలా ఇబ్బందికరమైన విషయం అన్నారు. ఈ విషయమై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో డాక్టర్ నియామకానికి మాట్లాడటం జరిగిందని, ఒక వారం లోపుగా ప్రసూతి వైద్యురాలు ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మహిళలకు ఇబ్బంది ఉన్న తనకు తెలియజేయాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని, ఆరోగ్యవంతమైన బిడ్డల జన్మం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజేయడంలో తోడ్పాటు అందిస్తున్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అభినందనీయులన్నారు. తల్లి, పిల్లలు ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయన్నారు. మంచి పౌష్టిక



ఆహారం తీసుకోవడం ద్వారా పిల్లలు మెదడు బాగా అభివృద్ధి చెంది తెలివైన పిల్లలు జన్మిస్తారన్నారు. వివరిగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఐదు మంది చిన్నారులకు అన్న ప్రాసన, 20 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, ప్రముఖ సినీ నటులు రావు రమేష్, సిడిపిఓ మీ వాణి విజయరత్నం, మోటుపల్లి ప్రసాద్, కూటమి నాయకులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాలింతలు, చంటి పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# చల్లంగా ఉండాలి తల్లి...నీవు ఉవెత్తు కెదగాలి తల్లి...





**పాలకొల్లు...(ప్రభాతవార్త) :** మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ పుట్టినరోజు సందర్భంగా గురువారం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలు, రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ అందరి సమక్షంలో శ్రీజ కేక్ కట్ చేసి అందరికి అందజేశారు. మంత్రి రామానాయుడు, సూర్య కుమారి దంపతులు శ్రీజ ను ఆశీర్వదించారు. పేదలకు స్వీట్లు, పలావ్, అన్ని రకాల కూరలతో భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఆస్పత్రి నర్సులకు శ్రీజ చేతుల మీదుగా పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పేదలకు ఆకలి తీర్చడంలోనే అసలైన సంతృప్తి కలుగుతుందని, అందుకనే ప్రతి ఏటా నా కుమార్తె, కుమారుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# ఉన్న నీటి తొట్టెలు ఉపయోగించరు

## - కొత్త తొట్టెల నిర్మాణానికి శ్రీకారం

**(ప్రభాతవార్త) చాట్రాయి :** వేసవి కాలంలో మూగజీవాలకు దాహార్తిని తీర్చాలని ఉద్దేశంతో సుమారు 15 సంవత్సరాల క్రితం తొట్టెల నిర్మాణం చేశారు. వాటిని వినియోగించడంలో నిర్లక్ష్యం వహించడంతో చెత్తాచెదారాలతో నిండిపోయాయి. కొన్నిచోట్ల కనీసం నాణ్యతా పరిమాణాలు పాటించకపోవడంతో నిర్మాణం చేసిన మూన్నాళ్ళకే ముక్కలు అయిపోయాయి. దీంతో ప్రభుత్వ ధనం వృథా అయ్యింది. ఇప్పటికీ చాట్రాయి మండలంలో అనేక నీటి తొట్టెలు నిరుపయోగంగా ఉన్నప్పటికీ ఏనాడు అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఇప్పుడు తిరిగి కొత్త నీటి తొట్టెలు నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టగా స్థానికంగా ఉన్న నాయకులకు వరంగా మారింది. అధికారులు పర్యవేక్షణ లేకుండానే నీటి తొట్టెలు నిర్మాణం జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో నిరుపయోగంగా ఉన్న నీటి తొట్టెలను పరిశుభ్రం చేసి వినియోగంలోకి ఎందుకు తీసుకురారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సొమ్మును స్వాహా చేసేందుకే నీటి తొట్టెల నిర్మాణం జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి గతంలో నీటి తొట్టెలు ఎక్కడ నిర్మించారు వాటి పరిస్థితి ఎలా ఉందనే దానిపై విచారణ జరిపి కొద్దిపాటి మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వచ్చే తొట్టెలను వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




# విద్యార్థులను అభినందించింది కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివి మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థుల అభినందనీయులని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలయందు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన 10 మంది విద్యార్థిని, విద్యార్థులను మెమొంటోలతో సత్కరించారు. అదేవిధముగా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా సత్కరించియున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి భవిష్యత్ లక్ష్యాలకు సంబందించి మార్గనిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో చదివితేనే మెరుగైన ఫలితాలను సాధిస్తాం అనేది నిజం కాదని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిరూపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రైవేటు విద్య అనేది చాలా ఖర్చుతో కూడుకున్నదని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు సుశిక్షితులైన ఉపాధ్యాయులు కూడా ఉంటారనే విషయాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించాలన్నారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విద్య ద్వారా మాత్రమే సాధ్యమని, చక్కటి ప్రణాళికతో, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, మంచి స్థాయికి చేరుకోవాలని, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వంగా నిలవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ప్రతిభకు లోటు ఉండదని నిరూపించారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ విద్యాసంవత్సరంలో 500కు పైగా మార్కులు సాధించిన 1,485 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పట్ల సంతృప్తి - జాయింట్ కలెక్టర్

**నరసాపురం ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అర్జీదారులు 80 శాతం సంతృప్తికరంగా ఉన్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారం, రెవిన్యూ అంశాలపై నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్లు, వీఆర్వోలు తో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను మర్యాదపూర్వకంగా ఆహ్వానించాలన్నారు. వారు ఏ పని మీద వస్తున్నారు క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులో పెట్టుకున్న విధానమును బట్టి పరిష్కారం చేయాలని అన్నారు. సమస్య పరిష్కారము కానీ ఎడల క్షేత్రస్థాయిలోకి వెళ్లి దరఖాస్తు దారిని, సరిహద్దుదారుని, గ్రామ పెద్దలను కలిసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఐ వి ఆర్ ఎస్ వినతుల పరిష్కారంలో ఫోను ద్వారా సేకరించిన సంతృప్తి చెందని వారి వివరాలను డేటా ద్వారా సేకరించి కొన్ని సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ అప్పటికప్పుడు పరిష్కరించుట జరిగినది. మరికొన్ని నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగింది. జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో దరఖాస్తు చేసుకోన్న సమస్యల పరిష్కారంలో 80 శాతం సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు. నీటి తీరువా పెండింగ్ బకాయిలను వెంటనే వసూలు చేయాలని చెప్పారు. 22- ఏ ఫైల్స్ సంబంధించి పెండింగ్ ఫైల్స్ పూర్తి చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు అందజేయాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గన్ని బ్యాగులు కొరత లేకుండా సకాలంలో రైతులకు అందజేయాలన్నారు. మిల్లలు ద్వారా సేకరించి గోనే సంచులు డామేజీ లేకుండా చూసుకోవాలని, డామేజీలు గుర్తించిన వెంటనే రిఫర్ చేసి కొత్తవి తీసుకోవాలని సూచించారు. దాన్యము, తేమ శాతము, నూక శాతం ను ఆయన పరిశీలించారు. 2024-25 సంబంధించి





ధాన్యం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్లు అయితం సత్యనారాయణ, రాజ్ కిషోర్, వై.దుర్గా కిషోర్, గ్రంధి పవన్, జి.అనిత కుమారి, రవికుమార్, కే.కనకరాజు, ఆర్డీవో కార్యాలయం ఏవో సిహెచ్ పెద్దిరాజు, కె ఆర్ ఆర్ సి తహసిల్దార్ సాయి కృష్ణ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి పిరికిబందచర్య:రఘురామకృష్ణంరాజు

**భీమవరం (ఆకివీడు) ఏప్రిల్ 24ప్రభాతవార్త :** పహల్ గామ్ ఉగ్రవాదదాడి ఒక పిరికి బంధ చర్య .. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు. గురువారం ఆకివీడులో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రముఖ సినీ నటుడు రావు రమేష్ పహల్ గామ్ ఉగ్రవాదదాడిని ఖండిస్తూ ఏర్పాటుచేసిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ పహల్ గామ్ ఉగ్రవాదదాడి ఒక పిరికి బంధ చర్య అని, దేశభద్రతకై భారతీయులందరూ ఐక్యంగా ఉండాలన్నారు. భారతదేశ సమగ్రతను ఏ ఒక్కరు దెబ్బతీయలేరని ఉద్ఘాటించారు. %జువ% సందర్భంగా ఉగ్రవాది దాడిలో మరణించిన వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిని ఖండించిన ముస్లింలు

**చింతలపూడి.. ప్రభాత వార్త :** చింతలపూడి పట్టణ జామియా మసీదు కమిటీ ,పట్టణ జమాతే ఇస్లామీ హింద్ తరుపున గురువారం జామియా మసీదు ఆవరణలో విడుదల చేసిన ప్రకటనలో ఖండించారు.దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ ( బాబు) మాట్లాడుతూ భారత దేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటు తుంది అని,భారత రాజ్యాంగం సూచించిన విధంగా కుల మతాలకు అతీతంగా దేశంలో అందరూ సోదరుల కలసి మెలసి ఉంటున్నారని అన్నారూ.దేశం అభివృద్ధి,మత సామరస్యం ఓర్వలేక ఉగ్ర వాద ముష్కరులు భారతీయుల పై పాశవికంగా కాల్పులు జరపడం పిరికి పంద చర్య అని అన్నారు. దీనిని పట్టణ ముస్లింలు అందరు తరు పున ముక్త కంఠంతో ఖండిస్తున్నాం అని,దాడికి పాల్పడిన వారిపై భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జ మాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని,ఇస్లాంలో హింసకు తావు లేదు అని,హింస కు పాల్పడే వారు నిజమైన ముస్లిం కాజాలరు అని మహమ్మద్ ప్రవక్త ఆనాడే తెలిపారని అన్నారు.ఏ మత గ్రంథం కూడా ఎదుట వారి ప్రాణాన్ని తీయమని చెప్పదు అని,ఎవరెన్ని కుట్రలు,దాడులు చేసినా భారత దేశంలో మత సామరస్యాన్నీ విడదీయ లేరు అని అన్నారు.ఈ సమావేశంలో మసీదు కమిటీ కార్యదర్శి ఎండీ జిలాని,కమిటీ ముఖ్య కార్యవర్గ సభ్యులు ఎండీ ఇస్మాయిల్,సయ్యద్ రజాక్, ఎస్.కె.సుభాని,ఇమ్రాన్,



పాషి,అబిద్,అజాద్, రహంతుల్లా ,రసూల్, వహబ్,ముజీబ్,జానీ,సల్మాన్ ,మసీదు ఇమామ్.,మౌజన్ లు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ పై ప్రజలకు మరింత అవగాహన పెంచాలి

## పదవ అదనపు జిల్లా జడ్జి వాసంతి

**ప్రభాతవార్త నరసాపురం :** నర్సాపురం పదవ అదనపు జిల్లా జడ్జి-కం - మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎ . వాసంతి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో గురువారం నర్సాపురం కోర్టుహాల్ నందు ప్యానెల్ లాయర్స్ , నామినేట్ మెంబర్స్ మరియు పారా లీగల్ వాలంటీర్లతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ఎ .వాసంతి మాట్లాడుతూ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అవగహన సదస్సులు ద్వారా సామాన్య ప్రజలకు న్యాయ వ్యవస్థ పై విశ్వాసం కలిగేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పేద కుటుంబాలకు మెరుగైన న్యాయం అందేటట్లు ప్రజల్లో చైతన్యం కలిగించాలి. ఉన్నత న్యాయ సేవా సంస్థల ఉత్తర్వుల ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించి



మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మే నెల 10వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా అందరూ గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.

# కామవరపు కోట మండలంలో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి

**చింతలపూడి.. ప్రభాత వార్త :** చింతలపూడి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో కామవరపుకోట మండలం లో పాత నాటు సారాయి కేసులలో పరారీ లో ఉన్న జలపావారిగూడెం గ్రామము నుండి జువ్వల సత్యవతిలి వెంకటాపురం గ్రామము నుండి రాజులపాటి దుర్గారావు ఆడమిల్లి గ్రామము నుండి మిరియాల శరత్ కుమార్ (బెల్లం సరఫరా చేసిన వ్యక్తి) మరియు కొత్తగూడెం గ్రామం నుండి రాచప్రోలు మల్లికార్జున రావు అను నలుగురును అదుపులోకి తీసుకొని , చింతలపూడి కోర్టు నందు హాజరు పరచగా , మేజిస్ట్రేట్ వారు రిమాండ్ విధించారు! నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా ఈ రోజు టి.నర్సాపురం మండల తహసిల్దార్ కార్యాలయం లో మండల లెవెల్ కమిటీ ను ఏర్పాటు చేయడమైనది ! ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు, పోలీసు ఎస్.ఐ, చింతలపూడి ఎక్సైజ్ సి.ఐ., చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ, అందరూ పాల్గొన్నారు! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ ,మరియు సిబ్బంది పాల్గొన్నారు! అలాగే ఈ రోజు ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి. ఐ. భోగేశ్వర రావు కామవరపుకోట మండలం కొండగూడెం గ్రామము లో చీకట్ల రమేష్ వద్ద నుండి (2)లీటర్లు నాటు సారాయిను స్వాధీనం చేసుకొని , (200)



లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి అతని పై కేసు నమోదు చేయడమైనది మరియు అతనికి బెల్లం సరఫరా చేసిన జూలూరి కిరణ్ పై పరారీ కేసు నమోదు చేయడమైనది!

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పెనుమంట్ర, ఏప్రిల్-24, ప్రభాతవార్త:** మండలంలోని ఆలమూరు సబ్ స్టేషన్ పరిధిలో ఆలమూరు ఇండస్ట్రీ ఫీడర్ పరిధిలో గ్రామములకు, పెనుమంట్ర సబ్ స్టేషన్ పరిధిలో మామూడురు ఫీడర్ లో గల పొలమూరు మరియు నత్తా రామేశ్వరం సెంటర్ లో గల విద్యుత్ సర్వీస్ లకు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు చెట్ల కొమ్మలు తొలగించడం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని ట్రాన్స్ కో నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే మధు కుమార్ గురువారం తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

# 26న కథా కుసుమాలు ఆవిష్కరణ రచయితల సమాఖ్య సమావేశం

**నరసాపురం ఏప్రిల్-24, ప్రభాతవార్త:** ఈ నెల 26వ తేదీ శనివారం పశ్చిమగోదావరి జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో సాహిత్య కార్యక్రమం నిర్వహిస్తున్నారు. స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు వివిధ రచయితల పుస్తకాల ఆవిష్కరణ సాహిత్య సభ నిర్వహిస్తున్నారు. తమ్మ సత్యనారాయణ వ్రాసిన భక్త మార్కండేయ పద్య నాటకం జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి విరచిత సాక్షాత్కారం నవల డాక్టర్ ఎం సుగుణ రావు విరచింత ఫైనల్ దయాగ్నోసిస్ నవల ఆవిష్కరిస్తారు. జిల్లాలోని వివిధ రచయితల కథ కుసుమాలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాలకోడేటి సత్యనారాయణ సుగుణ రావు బాబు శ్రీ రెడ్డప్ప దవేజీ మట్టా సుధీర్ మోహన్ తదితరులు పాల్గొని నిర్వహిస్తారు.

# గత 40 సంవత్సరాల కల సాకారం

## రూ,305,15,లక్షలతో యనమధల రేగుంట 2 బ్రిడ్జిలకు మంత్రి కొలుసు పార్థసారధి శంకుస్థాపన

**నూజివీడు:ఏప్రిల్:24 ప్రభాతవార్త :** గత 40 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న 3 గ్రామాల కల నెరవేరింది గురువారం రాత్రి ప్రధాన దయాల్ సడక్ యోజన పేజ్ 3 లో భాగంగా యనమధల,రేగుంట, మరియు బోరాంచ గ్రామాలను అనుసంధానం చేస్తూ నేరుగా నూజివీడు, అటు ఆగిరపల్లి గ్రామాలకు నేరుగా అతి తక్కువ సమయంలో వెళ్ళడానికి రాక పోకలకు గ్రామాలను అనుసంధానం చేస్తూ 2 వంతెనలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి,అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ రాజ్ ఆవిర్భావ దినోత్సవ సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి 1992 ఏర్పడిన పంచాయతీ రాజ్ వ్యవస్థ ఆర్థికాభివృద్ధి బలోపేతానికి గ్రామల అభివృద్ధికి గ్రామాలు పట్టుకొమ్మలని మంత్రి అన్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని వేల కోట్లతో వేల కిలోమీటర్ల రహదారులు నిర్మించామన్నారు, కూటమి ప్రభుత్వం త్వరలో సుమారు 17 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నియమించనున్నట్లు మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం లో వృద్దప్య పింఛన్లు రూ,6 వేలకు పెంచామని మంత్రి పేర్కొన్నారు, త్వరలో 5 లక్షల ఉద్యోగాలు నియమించనున్నట్లు తెలియజేసారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దూరదృష్టి, చొరవతో రూ,15 లక్షల కోట్లతో బహుళ జాతి సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నట్లు తద్వారా రాష్ట్రార్థికాభివృద్ధి సాధిస్తుందన్నారు, కూటమి ప్రభుత్వ రాకతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాదించారన్నారు ఇప్పటికే మహిళల కు గ్యాస్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారు, త్వరలో మహిళలకు ఉచిత బసు ప్రయాణం అందిస్తున్నట్లు తెలిపారు,



త్వరలో తల్లికి వందనం అందిస్తామన్నారు,తలసరి ఆదాయం పెరిగే విదంగా ముఖ్యమంత్రి అనేక ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు,రాష్ట్రాల్లో ప్రతీ పేదవాడికి పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత నాది అన్నారు కాశ్మీర్ ఉగ్రవాదుల దాడులను ఖండిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 216 నేషనల్ హైవేపై ఎస్సై వై నాగలక్ష్మి వాహనాలను తనిఖీ

**మొగల్తూరు ఏప్రిల్ 24(ప్రభాతవార్త)** 216 నేషనల్ హైవేపై గురువారం మొగల్తూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై నాగలక్ష్మి తన సిబ్బందితో కలిపి నేషనల్ హైవేపై వాహనాలు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లైసెన్సు రికార్డులు తన వద్ద ఉంచుకుని వాహనం నడపాలని ఆమె తెలియజేశారు 30 వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు వారితో పాటుగా కానిస్టేబుల్ నాగేంద్రబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు



## పరీక్షా ఫలితాల్లో మొదటి ర్యాంక్...



లింగపాలెం ఏప్రిల్ 24 ప్రభాతవార్త..... మార్కులు సాధించారు రంగాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి అభినందనలు బుధవారం విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో రంగాపురం ప్రభుత్వ పాఠశాల నుంచి మంచి మార్కులు సాధించిన మోదుగు నాగ వెంకట విజయలక్ష్మి 563 మార్కులతో పాఠశాల మొదటి ర్యాంకు సంపాదించినందుకు రంగాపురం గ్రామ సర్పంచ్ ముసునూరి రాము ప్రత్యేక అభినందనలు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ వెరుగైన మార్కులు సంపాదించినందుకు శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి విద్యార్థినిలను ప్రోత్సహిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని రంగాపురం స్కూల్ పిల్లందరికీ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు మరిన్ని ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సూచనలు ఇచ్చారు

## ప్రతీ కుటుంబానికి అండగా ఉంటాం...



లింగపాలెం ఏప్రిల్ 24 ప్రభాతవార్త: లింగపాలెం మండలం పుప్పాలవారిగూడెం గ్రామంలో బ్రెయిన్ స్ట్రోక్ తో మంచానికి పరిమితమైన సీనియర్ పార్టీ దివ్యాంగుడు మిండా జార్జి అను వారికి చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాల మేరకు వీల్ చైర్ అందించిన నియోజకవర్గ %జ% సెల్ అధ్యక్షులుపల్లి శ్రీను మాట్లాడుతూ మానసిక, శారీరక వికలాంగులు సదరం సర్టిఫికెట్ ద్వారా ప్రతీ ఒక్కరూ పింఛన్లు,వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు,చంక కర్రలు ఉచితంగా పొందాలని,వీటికి అర్హత గల వ్యక్తులు ఏలూరు సంభధిత వికలాంగుల ఆఫీస్ నందు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మండవ ప్రసాద్,కూటమి నాయకులుతొమ్మండ్రు మల్లయ్య,కొల్లి ప్రసాద్,చింతలపూడి సరయ్య,మేరుగు ఏసుబాబు,నిట్టా తంబీ,నిట్టా కుమార్ రావు, మిండా సంతోష్, బండారు జ్ఞాన సుందర రావు,మిండా నతానియేలు,గుంపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఉగ్ర వాదుల దాడిని ఖండించిన జమాత్ ఇస్లాం హింద్ ముస్లింలు.



లింగపాలెం ఏప్రిల్ 24 ప్రభాతవార్త :జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడిని చింతలపూడి పట్టణ జామియా మసీదు కమిటీ ,పట్టణ జమాత్ ఇస్లామీ హింద్ తరుపున గురువారం జామియా మసీదు ఆవరణలో విడుదల చేసిన ప్రకటనలో ఖండించారు.దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్ధించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ ( బాబు) మాట్లాడుతూ భారత దేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటు తుంది అని,భారత రాజ్యాంగం సూచించిన విధంగా కుల మతాలకు అతీతంగా దేశంలో అందరూ సోదరులు కలసి మెలసి ఉంటున్నారని అన్నారు. దేశం అభివృద్ధి,మత సామరస్యం ఓర్వలేకే ఉగ్ర వాద ముష్కరులు భారతీయులు పై పాశవికంగా కాల్పులు జరపడం పిరికి పంద చర్య అని అన్నారు. దీనిని పట్టణ ముస్లింలు అందరు తరుపు నుండి ముక్త కంఠంతో ఖండిస్తున్నాం అని,దాడికి పాల్పడిన వారిపై భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ మాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని,ఇస్లాంలో హింసకు తావు లేదు అని,హింస కు పాల్పడే వారు నిజమైన ముస్లిం కాజాలరు అని మహమ్మద్ ప్రవక్త ఆదాదే తెలిపారని అన్నారు.ఏ మత గ్రంథం కూడా ఎదుట వారి ప్రాణాన్ని తీయమని చెప్పదు అని,ఎవరిన్ని కుట్రలు,దాడులు చేసినా భారత దేశంలో మత సామరస్యాన్ని విడదీయ లేరు అని అన్నారు.

## పాఠశాల వార్షికోత్సవం .



అత్తిలి – ఏప్రిల్ 24 ( ప్రభాత వార్త ):ఐగరవరం మండలం గవర్లపేట ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్స్. నూర్జహాన్ బేగం మాట్లాడుతూ గ్రామస్తులు తమ పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పాలని కోరారు. ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించడం తో పాటు నాణ్యత కలిగిన విద్య అందిస్తున్నదని చెప్పారు.పిసి కమిటీ చైర్మన్ ఆదారి సతీష్ కుమార్, ఉపాధ్యాయులు పతంజలి, తల్లి తండ్రులు లక్ష్మీ దుర్గ, గని లక్ష్మీపద్మ తదితరులు పాల్గొన్నారు.

### అత్తిలి లో నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం.

అత్తిలి – ఏప్రిల్ 24 ( ప్రభాత వార్త ): శుక్రవారం ఉ దయం 8.00గంటలు నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు అత్తిలి గ్రామంలో ట్రీ కటింగ్ నిమిత్తం సుబ్రహ్మణ్యస్వామి గుడి ఏరియా, గోగులంపేట, గాంధీనగరం రెండో వార్డు రామన్నపేట పిప్పర రోడ్డు, బ్యాంకు వీధి, తెనుకులవారి కళ్ళం ,పడమర రేవు, మసీద్ ఏరియా , బస్టాండ్ ఏరియా మంచిలి రోడ్డు ,లక్ష్మి నగరం, చిన్న పేట, మల్లపర్తి గురువు ఏరియా నందు కరెంటు సరఫరా నిలుపుదల చేస్తున్నారు. గ్రామ ప్రజలు కు కరెంట్ అసౌకర్యం కు సహకరించ డా లని ఏఈ బైఇన్ జామి శ్రీనివాస్ కోరారు.

## సీనియర్ సిటీజన్లు గుర్తింపు కార్డులు తీసుకోవాలి

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త:

వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీనియర్ సిటిజెన్స్ గుర్తింపు కార్డులు అర్హత గల ప్రతి ఒక్కరు తీసుకోవాలని జంగారెడ్డి గూడెం పట్టణ టిడిపి కోరింది. స్థానిక పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు సచివాలయంలో దరఖాస్తులు పెట్టుకోవాలని గుర్తింపు కార్డులు ఉండాలని కోరారు. ఈ గుర్తింపు కార్డులవలన ఆర్టీసీ రైల్వే దేవాలయాల్లో లబ్ధి పొందుతారని తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభం.



. అత్తిలి– ఏప్రిల్ 24 ( ప్రభాత వార్త ):డాక్టర్ ఉమర్ అలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను అత్తిలి ఎంపీడీఓ పి. శామ్యూల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కడపోతు రమణ ప్రసాద్ , దుర్గాంబిక పెళ్లిరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మజ్జిగ వివరణ చేశారు.

# నిబంధనలకు పాతర వేసి...,

## యదేచ్ఛగా ఇసుక మట్టి అక్రమ తవ్వకాలు,





ఆచంట, ఏప్రిల్–24, ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనలను పాతర వేసి యదేచ్ఛగా ఇసుక మట్టి అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. ఇదేమని ప్రశ్నిస్తే గాని అధికారం మాది, అంతా మా ఇష్టం నిర్వాహకులు బహిరంగంగా చెప్పడం గమనార్హం. వివరాల్లోకి వెళితే ఆచంట, కోడేరు, కొరుగోరుమిల్లి భీమలాపురం గ్రామ పరిధిలో వశిష్ట గోదావరి ఒడ్డున ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ తవ్వకాల నిర్వాహకులను స్థానిక ప్రజలు ప్రశ్నించగా మా ఇష్టం అధికారం మాది అంటున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ అక్రమ తవ్వకాలపై టిడిపి ప్రభుత్వ పెద్దలను వివరణ కోరగా తమకు సంబంధం లేదని తెలిపారు. అక్రమ తవ్వకాల వల్ల నియోజవర్గ ప్రజలకు లబ్ది చేకూరుతుందో లేదో కాని అంతంతమాత్రంగా ఉన్న ప్రధాన రహదారులు మరింత అధ్వానంగా తయారయ్యాయి. దీంతో పాదచారులు వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్థానిక అధికారులు మరియు జిల్లా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## సంవత్సరం కావస్తున్నా సమస్యలు పరిష్కరించలేదు.



అత్తిలి ( తాడేపల్లిగూడెం ): ఏప్రిల్ 24 ( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ భవనము లో విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు బి.హరికుమార్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్నా నేటికి పెన్ష నర్స్ సమస్యలో ఏ ఒక్కటీ పరిష్కరించ లేదని అన్నారు. తగ్గించిన అడిషనల్ కోంటమ్ పునరుద్ధరణ చేయించ లేద ని అన్నారు. పెండింగ్ లో ఉన్న డి.ఆర్ లను చెల్లించలేదని తెలిపారు. హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్య సదుపాయాలు అన్ని హాస్పిటల్లో కలిగించడం,మెడికల్ రీయింబర్స్మెంట్ పథకం ద్వారా 2లక్షలనుండి5 లక్షల వరకూ పెంపుదల కాని జరగలేదని చెప్పారు. త్వరలో జరగబోయే వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా తాము కూడా ప్రజల్లో ఒక్క భాగమే ఒక్క బే అని భావించి వేదనే త మ కోరిక లు తీరుస్తారని ఆశాభావం తో వ్యున్నామని అన్నారు. ఇటీవల సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ము వారి ఆదేశముల మేరకు సచివాలయంలో సీనియర్ సిటిజన్స్ కు జారీ చేసే గుర్తింపు కార్డులలో గ్రామం,మండలం,పట్టణం వివరములు రికార్డ్ అవడం లేద ని దీని వల్ల భవిష్యత్తులో సాంకేతిక పరమైన ఇబ్బందులు రావచ్చు న్నారు. సీనియర్ సిటిజన్స్ కార్డు లు జారీ చేయించ వలసినదిగా ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి ల ద్వారా ప్రభుత్వానికి తెలియ పరచు చూ తీర్మానం చేశారు. వి.కె . వీరా రావు,ఎం. అరుణరావు, జి.సుబ్రహ్మణ్యశర్మ, వి.విశ్వరాజు,కె.సూరెడ్డి, కె.వెంకటేశ్వరావు, సిహెచ్.రామలక్ష్మి సభ్యులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, మద్యం సీసాల స్వాధీనం



పోడూరు(పాలకొల్లు రూరల్), ఏప్రిల్–24, ప్రభాతవార్త: పాలకొల్లు మండలం, లంకలకోడేరు గ్రామంలో సి హెచ్ శ్రీనివాసు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడైనా బెల్ట్ దుకాణాలు నిర్వహించిన, అక్రమంగా మద్యం రవాణా చేసిన కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిలో స్నానానికి దిగి ఉపాధి కూలి మృతి

ఆచంట, ఏప్రిల్–24, ప్రభాతవార్త: మండలంలోని ముత్యాలంపాడుకు చెందిన ఉపాధి కూలి ముత్యాల సత్యనారాయణ (70) గోదావరిలో పడి మృతి చెందిన సంఘటన విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే మృతుడు సత్యనారాయణ ఉపాధి కూలీ నిమిత్తం కరుగోరుమిల్లి లంకలోకి వెళ్లారు. పని ముగిసిన అనంతరం మధ్యాహ్న సమయంలో పడవ ద్వారా ఒడ్డుకే తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యలో స్నానం కోసం గోదావరిలో దిగి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. మృతుడి బట్టలు, చెప్పులు పడవలో గుర్తించారు. ఉపాధి పనికి వెళ్లిన వ్యక్తి సాయంత్రానికి కూడా తిరిగి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కరుగోరుమిల్లి లంక చుట్టు పక్కల గ్రామాలు వారికి మృతుడి సమాచారం కోసం ఆరా తీశారు. అయితే గన్నవరం దగ్గర గోదావరిలో మృతదేహం ఉందని సమాచారం ఇవ్వడంతో మృతుడి సత్యనారాయణకు సంబంధించిన బంధు వులు, కుటుంబ సభ్యులు వెళ్ళి చూడగా మృత దేహం సత్యనారాయణ అని నిర్ధారణ అయింది. మృత దేహం తూర్పుగోదావరి జిల్లా లంకల గన్నవరం పుష్కర రేవులో లభ్యమైంది. మృతుడికి భార్య, కుమారుడు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. దీనిపై గన్నవరం పోలీస్ స్టేషన్ లో సత్య నారాయణ మృతిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.

## అనన్య విద్యాసంస్థలవిద్యార్థులు విజయ డంకా



లింగపాలెం ఏప్రిల్ 24 ప్రభాతవార్త.. లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో అనన్యవిద్యాసంస్థల విద్యార్థులు 2024–25 విద్యాసంవత్సరం లో పదవ తరగతి ఉత్తీర్ణత లో అత్యధిక మార్కులతో విజయభేరి మోగించారు. 600 ల మార్కులకు దేవిసెని చంద్ర కౌశిక్ 589 మార్కులు , తాళ్లూరి జస్విత రెడ్డి 579 మార్కులు, చీదరాల రమ్య శ్రీ 575 మార్కులు మరియు 40 మంది విద్యార్థులకు పైగా 500 మార్కులు సాధించారు. సూటికి నూరు శాతం పాస్ పర్సెంటేజ్ తో అనన్య స్కూల్ లింగపాలెం మండలం లోనే అత్యధిక మార్కులతో సత్తా చాటారు.

## పెహల్ గామ్ మృతులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ,

జీలుగుమిల్లి, ఏప్రిల్–24, ప్రభాతవార్త : జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు దర్భగూడెంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్మీ దుస్తులలో మారణాయుధాలతో వచ్చి 28 మందిని అన్యాయంగా కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులను భారత్ ప్రభుత్వం వదిలిపెట్టదని అన్నారు. ఇటువంటి దుశ్చర్యలకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఉగ్రదాడిలో గాయాలపాలైన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుని వేడుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అమరులైన వారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వాట్నాబి ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు గుద్ద రాంబాబు, బీజెపి నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్, పులగం సుబ్బారెడ్డి, కంచర్ల పాండు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పైడిమర్రి కోటిరెడ్డి, కొప్పుల వెంకన్న, జుజ్జువరపు నరసింహ మూర్తి,పరెడ్డి రామకృష్ణ రెడ్డి, అలవాల రాము, భీమిరెడ్డి సత్యవర ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో పాత బస్టాండ్ కు కొత్త కాంప్లెక్స్:ఎమ్మెల్యే పులపర్తి



భీమవరం ఏప్రిల్ 24(ప్రభాతవార్త :భీమవరం పాత బస్టాండ్ నూతన కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందని, త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు తెలిపారు. బుధవారం భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాత బస్టాండ్ షాపులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి శరవేగంగా చర్యలు చేపట్టడం జరిగిందని దీనిలో భాగంగా 1962లో ఏర్పాటుచేసిన పాత బస్టాండ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమయ్యే దూర ప్రాంతాల బస్సులు అన్ని కూడా పాత బస్టాండ్ కు వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పాత బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాతలు సిహెచ్ రామ్ బద్రిరాజు రూ. 30 లక్షలు ఖర్చు చేసే నూతన బస్టాండ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేస్తున్నాన్నారు. ప్రజలు, దాతలు, అధికారులు సహాయ సహకారాలతో భీమవరం పట్నం నందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన పాత బస్టాండ్ ను మళ్ళీ పునర్ నిర్మించుకోవడానికి ముందుకు వచ్చిన దాతలు సిహెచ్. రామ్ భద్రరాజు అభినందనీయులన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ను జూన్ 28 నాటికి పూర్తి చేయుటకు లక్ష్యంగా పెట్టుకుని పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుమారుడు ఫణి కుమార్ వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డిపో మేనేజర్ వి ఎన్ వి ఎం సత్యనారాయణమూర్తి, టిడిపి నాయకులు కె.నాగేశ్వరరావు, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేర పరిశోధనలో డీస్పీ జయ సూర్య రూటే వేరు




భీమవరం ఏప్రిల్ 24 ప్రభాతవార్త :నేర పరిశోధనలో అత్యంత చాకచక్యంగా వ్యవహరించిన భీమవరం డిఎస్పి ఆర్ జి జయ సూర్యకు రాష్ట్రంలోనే అత్యుత్తమంగా ఏబిసిడి అవార్డు రావడం భీమవరం నియోజక వర్గానికే గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. తారకరామా కన్వెన్షన్ చైర్మన్ పళ్ళ ఏసుబాబు ఆధ్వర్యంలో భీమవరం 32వ వార్డులోని ఎస్ ఎల్ వి శివశ్రీ భద్ర గౌరి ఎన్.క్లేవ్.లో డీఎస్పీ జయ సూర్యను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ రాబోయే కాలంలో మరింత సమర్ధవంతంగా పనిచేసి భీమవరం నియోజకవర్గం శాంతిభద్రత లను కల్పించాలన్నారు. అనంతరం డీఎస్పీ జయసూర్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జయ సూర్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నుండి కానిస్టేబుల్ వరకు అందరి సహకారంతో శవం పార్సిల్ కేసును చాకచక్యంగా చేదించామని అన్నారు. అధిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసును చేదించినట్లు పేర్కొన్నారు. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించిన అధికారులు ఉ న్నతాధికారుల మన్ననలు కాకుండా, ప్రజల మన్ననలు కూడా పొందుతారని పళ్ళ ఏసుబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్,టూ టౌన్ సిఐలు ఎం. నాగరాజు, కాళీ చరణ్ పాల్గొన్నారు.

# పిఎంఎస్ బివై పై అవగాహన సదస్సు



జీలుగుమిల్లి, ఏప్రిల్–24, ప్రభాతవార్త: మండలంలోని కామయ్యపాలెం గ్రామపంచాయతీ వద్ద పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉపాధి కూలీలకు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి యోజన పథకాలపై గ్రామపంచాయతీ కార్యదర్శి ఎల్ రవికుమార్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల నుండి భీమా దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమం చేపట్టారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలు పని చేసే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆర్థిక భరోసా ఈ పథకాలు ద్వారా లబ్ధి పొందవచ్చు అని తెలిపారు. ఈ భీమా పొందేందుకు భీమా యోజనకు సం.కు రూ. 436/లు, సురక్ష యోజనకు అయితే సంవత్సరానికి సం.కు రూ. 20/- కడితే సరిపోతుంది అని తెలిపారు. దుండు రూ. 2.00 లక్షల వరకు బీమా పొందవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉ పాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రగడ మంగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం పరిధిలోని సీనియర్ సిటిజన్ కార్డులకు వృద్ధులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.వి.వెంకటరమణ కోరారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన పురుషులు, 58 సంవత్సరాలు నిండిన మహిళలు సీనియర్ సిటిజన్ కార్డులకు అర్హులన్నారు. వీరు సమీపంలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఆధార్ కార్డు ,పాస్పోర్ట్ సైజ్ ఫోటో,బ్లడ్ గ్రూప్ వివరాలు అందించడం తోపాటు దరఖాస్తు రుసుం 40 రూపాయలు చెల్లించాలన్నారు. సచివాలయం డేటా సెక్రెటరీ వివరాలను ఆన్లైన్ చేస్తారని ఐదు రోజుల తర్వాత కార్డు మంజూరి అవుతుందన్నారు. సీనియర్ సిటిజన్ కార్డు ఉండటం వలన ప్రతిసారి ఆధార్ కార్డు వెంట తీసుకువెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అలాగే ఆర్టీసీ బస్సుల రాయితీ సీనియర్ సిటిజనులకు ప్రభుత్వ అందించే పథకాలకు ఈ కార్డు ఉపయోగపడుతుందని కమిషనర్ కె.వి.రమణ తెలిపారు.

## పఠాన్ జరీనా ముస్లింలకు మంచి పేరు తీసుకురావాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా స్థాయిలో 369 ర్యాంకు సాధించిన జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పఠాన్ జరీనా భవిష్యత్తులో ఉన్నత విద్యావంతురాలు కావటానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జంగారెడ్డిగూడెం ముస్లిం జేఏసీ సభ్యులు తెలిపారు. జరీనా అతిపేద నిరుపేద కుటుంబం నుంచి వచ్చి, జేఈఈ లో మంచి ర్యాంకు సాధించినందులకు, ఆమె ఇంటికి గురువారం జేఏసీ సభ్యులు వెళ్లి అభినందించారు. ఆమె విజయం ఎందరికో స్ఫూర్తినిస్తుందని, ముస్లింల విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని, కానీ వారు కూడా చదువుకుంటే జరీనాలాగా మంచి ర్యాంకు సాధించగలరని మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ ముస్తఫా అన్నారు. టిప్ టాప్ బాజీ మాట్లాడుతూ ఈ అమ్మాయి బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని దీవించారు. బిలాల్ మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ యాకూబ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ పాప చదువుకోడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బాగా చదువుకొని జంగారెడ్డిగూడెం పట్టణానికి,ముస్లింలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. షేక్ షాహీన్,గణిత ఉ పాధ్యాయుడు ఎంవి నబీ,షేక్ ఆలీబ్,షేక్ బాయ్,బాబు బాయ్, సూర సాహెబ్,రఫీక్,సమీ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో న్యాయవాదులు ప్రదర్శన



జంగారెడ్డిగూడెం,ప్రభాత వార్త: పహాల్గాంలో టూరిస్టులను అతి దారుణంగా,కిరాతకంగా,సభ్య సమాజం తలదించుకునే లాగా నిర్దాక్షిణ్యంగా హత్య చేసి చంపినందుకు నిరసనగా జంగారెడ్డిగూడెంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి ఎస్ ఆర్ మూర్తి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. కోర్ట్ ఆవరణ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి మసీద్ సెంటర్ వరకు వెళ్లి అక్కడ నుండి బస్టాండ్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహం వద్ద,తహసీల్దార్ కార్యాలయం వద్ద,నిరసనలు చేశారు. బార్ అసోసియేషన్ మెంబర్స్ కోర్టు విధులను బహిష్కరించి ర్యాలీలో పాల్గొన్నారు, ఈ ర్యాలీలో ప్రెసిడెంట్ జి.ఎస్.ఆర్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ మోదేపల్లి నాగులు, సీనియర్ న్యాయవాదులు పొన్న లక్ష్మణరావు,పి.వి.కృష్ణారెడ్డి,ఎన్.వి. బి.ఎస్.ఆచారి, సొబ్బన ఆనంద్ జువ్వల బాబ్జి రావు,బండారు లతాకుమారి, వింజమూరి కిరణ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత గాదిరాజు తాతరాజు కన్నుమూత

భీమవరం ఏప్రిల్ 24 ప్రభాతవార్త :గత కాలపు మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు, జనసేన నేత గాదిరాజు వెంకట సుబ్రహ్మణ్య రాజు (తాతరాజు 54 )బుధవారం కన్నుమూశారు. ఇటీవల కొంతకాలంగా తాతరాజు అనారోగ్యంగుకు గురయ్యారు హైదరాబాదులో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ప్రయోజనం కనపడలేదు. హైదరాబాదు ఆసుపత్రిలో బుధవారం ఆయన తన అంతిమ శ్వాసను విడిచారు.రాజకీయాలలో మంచి మనిషి గా, ముక్కుసూటిగా బోళామనిషిగా,యాక్టివ్ గా ఉండేవారు. పది సంవత్సరాల క్రితం వైఎస్ఆర్సిపి రాజకీయాల్లో ప్రవేశించి కౌన్సిలర్ గా విజయం సాధించి భీమవరం మున్సిపల్ కౌన్సిల్లో వైఎస్ఆర్సిపి ప్రక్ష నాయకునిగా, కౌన్సిల్ ప్రతిపక్ష నాయకునిగా ఆయన పనిచేశారు. చివరికి వరకు ఆయన వైయస్సార్ సిపి లోనే ఉంటారని అందరూ భావించినప్పటికీ నియోజకవర్గంలోని నాయకులతో విభేదాలు వలుసార్లు పొడసూపడంతో, ఇతరుల సలహాతో 2024 ఎన్నికల ముందు ఆయన వైఎస్ఆర్సిపి నుంచి జనసేన పార్టీలోకి వెళ్లారు. శాసనసభ ఎన్నికల్లో రెండవ పట్టణంలో జనసేన పార్టీకి ఊపును తీసుకువచ్చారు. తాతరాజుకు తల్లిదండ్రులు, భార్య పిల్లలు ఉన్నారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పట్టణ ప్రముఖులు కోట సత్యనారాయణ బంధుమిత్రులు అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తాతరాజు నివాసమునకు వెళ్ళివారు తండ్రి విశ్వనాథరాజుకు తమ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.

# 'కాళాంకి బైరవుడు' ఇంటెన్స్ ఫస్ట్ లుక్

శ్రీరాముడింట శ్రీక్రిష్ణుడంట, నివాసి చిత్రాల తరువాత గాయత్రీ ప్రొడక్షన్ నిర్మిస్తున్న చిత్రం "కాళాంకి బైరవుడు". హారర్, థ్రిల్లర్ జోనర్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో రాజశేఖర్ వర్మ, పూజ కిరణ్ హీరో, హీరొయిన్‌గా నటిస్తున్నారు. హరి హరన్.వి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కె.ఎన్.రావు, శ్రీనివాసరావు.ఆర్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని రాజశేఖర్ జీవిత లాంచ్ చేశారు. హీరోని ఇంటెన్స్ లుక్‌లో పవర్ ఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో ఆమని, రితిక చక్రవర్తి, నాగ మహేష్, బలగం



జయరాం, భవ్య, మహమద్ బాషా, బిల్లి మురళి నటిస్తున్నారు. ఈ చిత్రం హారర్, థ్రిల్లర్ ఎలి మెంట్స్‌తో తియ్యడం జరిగింది. దాదాపు షూటింగ్ మొత్తం కంప్లీట్ అయ్యి పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలో ఈ చిత్రం విడుదల చెయ్యడం జరుగుతుంది అని నిర్మాతలు తెలియజేశారు.

నిర్మాతలు: కె.ఎన్.రావు, శ్రీనివాసరావు.ఆర్, రచన, దర్శకత్వం: హరి హరన్.వి, డీవోపీ: అశోక్ అన్నెబోయిన, ఎడిటర్: సాయి కిషోర్.కె, సంగీతం: పెద్దపల్లి రోహిత్ (పి.ఆర్), యాక్షన్: రామ్ సుంకర, ఆర్ట్ డైరెక్టర్: బి. జగన్, లైన్ ప్రొడ్యూసర్: రామకృష్ణ.ఆర్., మేకప్: వి.నాయుడు, పీఆర్వో: తేజస్వి సజ్జా.

# గోపీచంద్ కొత్త మూవీ షురూ

ప్రతిష్టాత్మకమైన, అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థ, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మార్గదర్శకత్వంలో వరుసగా సక్సెస్‌లను సాధిస్తోంది. ప్రస్తుతం ఈ విజయ వంతమైన నిర్మాణ సంస్థ మాచో స్టార్ గోపీచంద్‌తో సినిమా చేయబోతోంది. సాహసం తర్వాత గోపీచంద్ మళ్లీ ఈ బ్యానర్‌లో సినిమా చేస్తున్నారు. అలాంటి ఈ క్రేజీ ప్రాజెక్ట్ గురువారం (ఏప్రిల్ 24) నాడు అధికారికంగా ప్రారంభమైంది. ఈ ఆసక్తికరమైన థ్రిల్లర్‌తో కుమార్ సాయి దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. సాహసం తర్వాత ప్రతిభావంతులైన సినిమాటోగ్రాఫర్ శామ్‌దత్ కూడా ఈ టీంలో జాయిన్ అయ్యారు. ఈ టీం బాక్సాఫీస్ వద్ద మరోసారి సంచలనాన్ని సృష్టిస్తుండటం ఖాయమనిపిస్తోంది. అద్భుతమైన కథనం, గోపీచంద్ యాక్షన్, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ చిత్రం రాబోతోంది. ఈ మూవీ అత్యున్నత స్థాయి నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మలయాళ నటి మీనాక్షిదినేష్ ఈ థ్రిల్లర్‌లో గోపీచంద్ సరసన కథానాయికగా నటించనుంది. బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, బాపినీడు సమర్పిస్తున్నారు. ఈ



చిత్ర షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. నటీనటులు, ఇతర సిబ్బంది గురించి మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. నటీనటులు: గోపీచంద్, మీనాక్షి దినేష్ తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్‌విసిసి) సమర్పణ: బాపినీడు, నిర్మాత: బివిఎస్ఎన్ ప్రసాద్ దర్శకుడు: కుమార్ సాయి, డిఓపి: శామ్‌దత్ ఐఎస్‌సి.

# 'రౌడీ వేర్' ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ షురూ



స్టార్ హీరో విజయ్ దేవర కొండ తన ఫ్యాషన్ బ్రాండ్ రౌడీవేర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పటిదాకా ఆన్ లైన్‌లోనే అందుబాటులో ఉన్న ఈ బ్రాండ్ ఇప్పుడు ఆఫ్ లైన్‌లోకి తీసుకొచ్చారు. రౌడీ వేర్ ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్‌ను హైదరాబాదులో ప్రారంభించారు విజయ్ దేవరకొండ. బంజారాహిల్స్ బ్రాడ్ వేలో రౌడీ వేర్ స్టోర్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా, హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, రౌడీ వేర్ ఆఫ్ లైన్ స్టోర్ కోసం చాలా డిమాండ్ ఉంది. ఎప్పటినుంచో ఫ్యాషన్ లవర్స్ మమ్మల్ని రిక్వెస్ట్ చేస్తూ వస్తున్నారు. హైదరాబాదులో మా ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇది నా ప్లేస్, వీళ్లంతా నా వాళ్లు. ఏ గుర్తింపు లేని స్థాయి నుంచి స్టార్ హీరోగా గుర్తింపు సంపాదించుకోవడం నన్ను చాలా ఎగ్జైట్ చేస్తుంటుంది అన్నారు.

# 'సారంపాణి జాతకం' నుంచి థీమ్ సాంగ్

మల్లేశం, బలగం, 35, కోర్ట్.. ఇలా వరుస విజయాలతో ప్రియదర్శి దూసుకుపోతోన్నారు. ప్రియదర్శి హీరోగా, రూపా కొడవయూర్ హీరోయిన్‌గా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం సారంగపాణి జాతకం ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. బుధవారం నాడు టీం అంతా కూడా విజయవాడలో సందడి చేసింది. సారంగపాణి జాతకం టీం దుర్గమ్మని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకుంది. రేపు వైజాగ్‌లో హంగామా చేయబోతున్నారు. వైజాగ్ లో ప్రీమియర్ షో కూడా ప్లాన్ చేశారు. ఇక ఇదే ఊపులో సారంగపాణి జాతకం నుంచి స్పెషల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీ కథ ఏంటో చెప్పేలా సాగే ఈ సారంగపాణి జాతకం థీమ్ పాట ప్రస్తుతం శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది.

తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను
చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను
తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను
ఏదోటి చూస్తానే ఉంటది
చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను
వద్దన్నా కంటపడతనంటది
ఎవ్రిడే
కష్టమూ నష్టమూ సోది
సొంత లైఫు లోన ఉండనే ఉంది
చుట్టుపక్క తయ్యతక్క చూసి
కాస్త నవ్వుకుంటే నష్టమేమిటుంది
హో జిందగీ కామెడీ సంత
పిచ్చ కామెడీనే భూప్రపంచమంతా
అంతా....



అంటూ సాగే ఈ సారంగపాణి జాతకం థీమ్ సాంగ్‌కు రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించారు. వివేక్ సాగర్ క్యాచీ ట్యూన్‌కు రామ్ మిర్యాల గాత్రం మరింత ఆకర్షణగా నిలిచింది. సారంగపాణి జాతకం సినిమా ఎలా ఉంటుందో ఈ ఒక్క పాటలోనే చెప్పే ప్రయత్నం చేశారు. ఈ పాటతో సినిమా మీద మరింత ఇంట్రెస్ట్ కలగేజేసే ప్రయత్నం చేశారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా సారంగపాణి జాతకం ఆడియో మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సారంగపాణి జాతకం టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లా ఈ చిత్రం ఉండబోతోందని అర్థం అవుతోంది. ప్రియదర్శితో పాటుగా ఈ చిత్రంలో తణికెళ్ల భరణి, నరేష్, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిషోర్, వైవా హర్ష వంటి వారంతా నవ్వించబోతోన్నారు. ఈ సినిమాలో ప్రియదర్శికి జంటగా రూప కొడువయూర్ నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 25న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. నటీనటులు: ప్రియదర్శి, రూపా కొడువయూర్, వీకే నరేష్, తణికెళ్ల భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిషోర్, వైవా హర్ష తదితరులు, సాంకేతిక బృందం: బ్యానర్: శ్రీదేవీ మూవీస్, నిర్మాత: శివలెంక కృష్ణ ప్రసాద్, దర్శకుడు: మోహనకృష్ణ ఇంద్రగంటి, సంగీత దర్శకుడు: వివేక్ సాగర్, కెమెరామెన్: పీజీ విందా, ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్.



శ్రీలీల నయా లుక్

# చిన్న సినిమాలకు అండగా 'సోదరా'

అభిరుచి గల నిర్మాతగా పేరుపొంది, బేబీ లాంటి కల్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించి మరోసారి తన జడ్జ్‌మెంట్‌ను నిరూపించుకున్న నిర్మాత ఎస్‌కేఎన్. స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగిన ఈ నిర్మాతకు చిన్న సినిమాలంటే అమితమైన ప్రేమ, గౌరవం. పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమా కూడా విజయం సాధించాలని ఆయన ఎప్పుడూ కోరుకుంటాడు. వీలున్నంత వరకు చిన్న సినిమా ప్రమోట్ అవ్వడానికి తన వంతు సహాయం అందిస్తుంటాడు. ఇప్పుడు ఈ కోవలోనే ఇటీవల సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటించిన సోదరా ట్రైలర్ విడుదల వేడుకకు అతిథిగా హాజరైన ఎస్‌కేఎన్, ఈ చిత్రం ఓ స్పెషల్ ప్రీమియర్‌ను తను సొంతంగా థియేటర్ బుక్ చేసుకుని, తన స్నేహితులకు, శ్రేయోభిలాషులకు ఈ సినిమా చూపిస్తానని మాటిచ్చాడు.



అయితే సాధారణంగా సినీ పరిశ్రమలో మాట మీద నిలబడటం చాలా తక్కువగా ఉంటుందని, ఒకవేళ ఏదైనా సపోర్ట్ చేస్తామని చెప్పిన అది ప్రకటనల వరకు పరిమితం అవుతుందనే అపోహ కొందరిలో ఉంటుంది. అయితే ఎస్‌కేఎన్ మాత్రం తను ఒకసారి మాట ఇస్తే తప్పకుండా నేరవేరుస్తుంటాడు. ఈ కోవలోనే ఎస్‌కేఎన్ సోదరా చిత్రం స్పెషల్ ప్రీమియర్‌ను తన సొంత ఖర్చుతో గురువారం ఏప్రిల్ 24న సాయంత్రం ఏషియన్ అల్లు అర్జున్ (ఎఎఎ) మల్టీప్లెక్స్ థియేటర్‌లో ఏర్పాటు చేశాడు. సోదరా చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. సాధారణంగా ఎస్‌కేఎన్ ఎవరికైనా ఆపద ఉందని తెలిసినా ఆర్థికంగా ఆదుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి.

# 'ఓదెల 2' బ్లాక్ బస్టర్ చేసిన ఆడియన్స్‌కు థాంక్స్

తమన్నా భాటియా లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ఓదెల 2. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం తమన్నా నాగ సాధువుగా అదరగొట్టారు. వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న విడుదలైన ఓదెల2 అన్ని చోట్ల బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్ర పోషించిన యాక్టర్ వశిష్ఠ ఎన్. సింహా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**మీరు సింగర్‌గా కెరీర్ స్టార్ట్ చేశారని విన్నాం?** అవును. కన్నడలో పాతిక పైగా సినిమాలకి పాడాను. తెలుగులో సింగర్ గానే ఎంట్రీ ఇచ్చాను. అజినీష్ నన్ను సింగర్‌గా లాంచ్ చేశారు. ఓదెల వలన కొన్నేళ్ళుగా పాడలేక పోతున్నాను.

**ఓదెల 2 కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?** ఓదెల కోసం బరువు పెరిగాను. వర్క్ ఔట్స్ మానేశాను. ఆ సినిమా పూర్తయిన తర్వాత మళ్ళీ రెగ్యులర్ రొటీన్ లో పడ్డాను. ఓదెల 2 గురించి చెప్పిన తర్వాత మళ్ళీ పాత రొటీన్ లోకి వచ్చాను. కాస్త టాన్ అయ్యాను. ప్రోస్తటిక్ మేకప్ వేసుకున్నాను. ఈవిల్ క్యారెక్టర్ కోసం స్పెషల్ వాయిస్ మాడ్యులేషన్ ప్రాక్టీస్ చేశాను. నా వాయిస్ క్యారెక్టర్‌కి ప్లస్ అయ్యింది.

**సంపత్ నంది ఈ కథ చెప్పినపుడు ఎలా అనిపించింది?** సంపత్ నంది అమేజింగ్ ఫ్యామిలీ మ్యాన్. ఆయన ఓదెల 2 ఐడియా చెప్పిన తర్వాత చాలా సర్ ప్రైజ్ అయ్యాను. షాక్ అయ్యాను. కథ విన్న తర్వాత చాలా కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఎప్పుడూ చేయలేదు. ఇలాంటి కథ ఎక్కడా వినలేదు. తప్పకుండా అద్భుతంగా చేయాలని అనిపించింది.



యాక్టర్ వశిష్ఠ ఎన్. సింహా

**తమన్నాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** తమన్నా వండర్ ఫుల్ హ్యూమన్ బీయింగ్. అందరితో కలివిడిగా వుంటుంది. ఇదే మొదటి సినిమా అన్నట్టుగా క్యురియాసిటీతో వర్క్ చేస్తుంది. తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. తన ప్రజెన్స్ సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళింది.

**మీ క్యారెక్టర్‌కి వచ్చిన రెస్పాన్స్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?** ఇందులో నేను చేసిన తిరుపతి క్యారెక్టర్ సీన్‌లో వున్నా లేకపోయిన తన నామ స్మరణ సినిమా అంతా వుంటుంది. ఇందులో కథానాయకుడు ఎవరైనా వుంటే అది తిరుపతి క్యారెక్టర్ అనే చెప్పాలి. ప్రేక్షకులు తిరుపతి క్యారెక్టర్‌కి కనెక్ట్ అయ్యారు. ఆ క్యారెక్టర్‌కి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**డైరెక్టర్ అశోక్ తేజ గురించి?** అశోక్ తేజ మంచి ఫ్రెండ్. పని రాక్షసుడు. చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్.

**నిర్మాత మధు గురించి?** సినిమాని నమ్మి ఎక్కడా రాజీ పడకుండా సినిమాని గ్రాండ్‌గా నిర్మించారు. కథకు కావాల్సిన ప్రతిది సమకూర్చారు.

# 'కర్మణి' మూవీ ప్రారంభోత్సవం

నాగమహేష్, రూపాలక్ష్మి, బాహుబలి ప్రభాకర్, రచ్చ రవి తదితరులు ప్రధాన పాత్రల్లో, రమేష్ అనెగౌని దర్శకత్వంలో, మంజుల చవన్, రమేష్‌గౌడ్ అనెగౌని నిర్మాతలుగా, రామారాజ్యం మూవీ మేకర్స్, అనంతలక్ష్మి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న మూవీ కర్మణి. ఈ మూవీ తాజాగా ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేవుని చిత్రపటాలపై సీనియర్ నటుడు నాగమహేష్ క్లాప్ కొట్టారు. నిర్మాత మంజుల చవన్ కెమెరా స్విచాన్ చేశారు. 2022లో డైరెక్టర్ రమేష్ అనెగౌని తెరకెక్కించిన మన్నించవా.. మూవీకి అప్పట్లో ప్రేక్షకుల నుంచి మంచి ఆధరణ లభించింది. అదే ఉత్సాహంతో, అదే టీమ్‌తో కలిసి చేస్తున్న తాజా క్రేజీ ప్రాజెక్ట్ కర్మణి. ఈ సినిమా ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు రమేష్ అనెగౌని మాట్లాడుతూ, ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ప్రారంభోత్సవం జరిగే సినిమాలు సూపర్ హిట్ కొడతాయి. ఈ సెంటిమెంట్ మా కర్మణి సినిమాకు కూడా కలుగుతుందని విశ్వాసం ఉంది. మే మొదటి వారంలో తొలి షెడ్యూల్ ప్రారంభిస్తున్నాం. పూర్తి వివరాలు త్వరలోనే తెలియపరుస్తాం అని అన్నారు. నిర్మాత మంజుల చవన్ మాట్లాడుతూ, ఫిలింనగర్ దైవసన్నిధానంలో మా కర్మణి సినిమా ప్రారంభోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. మంచి టాలెంట్ ఉన్న టీమ్‌తోనే సినిమా చేస్తున్నాం. ఇండస్ట్రీకి ఒక మంచి సినిమా అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు. నటీనటులు: నాగమహేష్, రూపాలక్ష్మి, బాహుబలి ప్రభాకర్, రచ్చ రవి తదితరులు. బ్యానర్:రామారాజ్యం మూవీమేకర్స్, అనంతలక్ష్మి ప్రొడక్షన్స్. నిర్మాతలు: మంజుల చవన్, రమేష్‌గౌడ్ అనెగౌని. కథ, స్క్రీన్ ప్లే,దర్శకత్వం: రమేష్ అనెగౌని. కెమెరామెన్: జగదీష్ కొమరి. సంగీతం: జాన్ భూషన్, ఎడిటర్: వి.నాగిరెడ్డి. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: బలరాం బొమ్మిశెట్టి. కోడైరెక్టర్: బిక్షు. పీఆర్వో: కడలి రాంబాబు, అశోక్ దయ్యాల.



# ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'చౌర్య పాఠం'

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ ట్రైలర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరో ఇంద్ర రామ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ నేపథ్యం ఏమిటి? ఈ సినిమా ఎలా మొదలైయింది?** మాది విజయవాడ. అక్కడే చదువుకున్నాను. ఢిల్లీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ చేశాను. చదువుతో పాటు జిమ్నాస్టిక్స్ డ్యాన్స్ నేర్చుకున్నాను. సినిమాలు అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. ఆ ఇంట్రస్ట్ ఇటు వైపు తీసుకొస్తుందని భావిస్తున్నాను. నక్కిన గారు ఈ ప్రొడక్షన్ హౌస్ పెడుతున్నారని తెలిసి ఆయన్ని కలిశాను. అలా ఈ జర్నీ మొదలైయింది. ఈ సినిమాలో కథే మెయిన్ హీరో. ఈ సినిమాని హానెస్ట్‌గా చేశాం. నక్కిన త్రినాథ్ గారు చాలా పాషన్‌తో ఈ సినిమాని నిర్మించారు.

**ఈ సినిమా కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?** చాలా హోం వర్క్ చేశాం. ఇలాంటి సినిమా చేయడానికి ఎలాంటి రిఫరెన్స్ వుండదు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఈ సినిమాలో టన్నల్స్ క్రియేట్ చేయడానికి చాలా కేర్ తీసుకున్నారు. ఇదొక డిఫరెంట్ వరల్డ్. చాలా కష్టపడ్డాం. అది స్క్రీన్ పై కనిపిస్తుంది. ఇందులో ఒక ఫిక్షనల్ విలేజ్‌ని క్రియేట్ చేయడం జరిగింది.

**రాజీవ్ కనకాల క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?** రాజీవ్ కనకాలకి సినిమా కంటెంట్ చాలా నచ్చింది. ఇందులో ఆయన పాత్ర కూడా స్ట్రాంగ్‌గా వుంటుంది. ఆయన కూడా సినిమా ప్రమోషన్స్‌లో పార్ట్ కావడం ఆనందంగా వుంది.



**ఇంతకుముందు ఏమైనా సినిమాలు చేశారు?** నాకు రామ్ గోపాల్ వర్మ ఇష్టం. సినిమా అవకాశం కోసం ఆయన దగ్గరికి వెళ్లాను. వంగవీటి సినిమా సమయంలో ఓ క్యారెక్టర్ ఇచ్చారు. అలాగే దర్శకుడు అజయ్ భూపతితో నాకు జర్నీ వుంది. ఆర్ఎక్స్ 100 నేను చేయల్సిన సినిమా. కానీ కొన్ని కారణాల వలన కుదరలేదు. కార్తికేయ అద్భుతంగా చేశాడు. నేను హీరోగానే కాకుండా కీ రోల్స్ చేయడానికి కూడా సిద్ధం. మంచి యాక్టర్ అనిపించుకోవడమ నా లక్ష్యం.


**హీరోయిన్ పాయల్ రాధకృష్ణ గురించి?** పాయల్‌కి తెలుగు వచ్చు. దాంతో వర్క్ చేయడం ఇంకా ఈజీ అయ్యింది. తను మంచి యాక్టర్. ఇందులో తన పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది.

**డైరెక్టర్ నిఖిల్ గురించి?** డైరెక్టర్ నిఖిల్ చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్. ప్రతిది పర్ఫెక్ట్‌గా రాసుకున్నారు. ప్రతిది ప్లాన్డ్‌గా తీశారు. ఈ సినిమాకి విజయ సేతుపతి, నాగచైతన్య, వరుణ్ తేజ్ అన్న అందరూ సపోర్ట్ చేశారు. అలాగే సజ్జనార్ ఇంటర్వ్యూ కూడా చాలా హెల్ప్ అయ్యింది. విజయ సేతుపతి ట్రైలర్ చూసి సినిమాని తమిళ్‌లో రిలీజ్ చేయమని చెప్పారు. దాదాపు అరగంట పాటు నాతో మాట్లాడారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో తమిళ్‌లో కూడా ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాం.

**నిర్మాత త్రినాథ్ నక్కిన గురించి?** త్రినాథ్ సినిమాకి కావాల్సిన ప్రతిది ఫుల్ ఫ్లెడ్జ్‌గా ఇచ్చారు. ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఏసియన్ సునీల్ సినిమా ట్రైలర్ కంటెంట్ నచ్చి వాళ్ళే రిలీజ్ చేస్తున్నారు.

# చార్‌ధామ్‌యాత్రకోసం భారీ బందోబస్తు









## విదేశీ యాత్రీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

### 103 దేశాలనుంచి వస్తున్న భక్తులు

**డెహ్రాడూన్, ఏప్రిల్ 24:** ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను చేస్తోంది. ఇప్పటికే చార్ ధామ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 19.5 లక్షలకు చేరుకున్నాయి. అందులో 17 వేల మంది విదేశీ పర్యటకులు సైతం ఉన్నారు. అయితే, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఉత్తరాఖండ్ సర్కార్ అప్రమత్తమైంది. చార్ ధామ్ యాత్రకు వచ్చే విదేశీ భక్తుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనుంది. చార్ ధామ్ యాత్రకు భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ఏటా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా ఏర్పాట్లను మెరుగుపరిచే పనిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైంది. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులు తమతో పాటు చార్ ధామ్ యాత్ర గురించి ఓ సానుకూలమైన సందేశాన్ని తీసుకెళ్లేలా చేయాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తోంది. ఇందుకోసం విదేశీ భక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. చార్ ధామ్‌ను సందర్శించడానికి 17 వేలకు పైగా విదేశీ పౌరులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో యూఎస్, యూకే, మలేసియా, నేపాల్, ఆస్ట్రేలియాతో సహా 103 దేశాల పౌరులు ఉన్నారు. పర్యాటకశాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం, కేదార్ నాథ్ ధామ్‌కు 6100, బద్రీనాథ్‌కు 4800, గంగోత్రి ధామ్‌కు 3150, యమునోత్రికి 2750 మంది విదేశీ యాత్రికులు నమోదు చేసుకున్నారు.ఓవరాల్‌గా చార్ ధామ్ యాత్ర కోసం 19,95,929 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

కేదార్‌నాథ్ ధామ్‌కు 6,81,81, బద్రీనాథ్‌కు 6,01,278, గంగోత్రి ధామ్‌కు 3,54,649, యమునోత్రికి 3,23,551, హేమకుండ్ సాహిబ్‌కు 34,633 మంది భక్తులు నమోదు చేసుకున్నారు. ఇప్పటివరకూ17 వేలకు పైగా విదేశీ భక్తులు చార్‌ధామ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇలాంటిపరిస్థితిలో ప్రభుత్వం విదేశీభక్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నిస్తోంది. అలాగే గంగా హారతి ఎక్కడ నిర్వహించినా విదేశీ భక్తులకు అందుబాటులో ఉండేలా చేయాలి. తద్వారా చార్ ధామ్ యాత్రను విదేశాలలో ప్రచారం చేయవచ్చని ఉత్తరాఖండ్ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి సత్పాల్ మహారాజ్ తెలిపారు. చమోలి జిల్లాలో చార్ ధామ్ యాత్రకు బద్రీనాథ్ హైవేపై ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేలా జిల్లా మేజిస్ట్రేట్ సందీప్ తివారీ సూచనల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి.

ఈనెల 30న గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో చార్ ధామ్ యాత్ర ప్రారంభమవుతుంది. కేదార్ నాథ్ తలుపులు మే 2న, బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుస్తారు. గంగా హారతి హారిద్వార్, రిషికేశ్ లలో జరుగుతుంది. అయితే విదేశీ భక్తులను రిషికేశ్‌లో గంగా హారతిలో పాల్గొనడానికి ఈసారి అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో పర్యటకుల భద్రతపై సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. కొండలు ఉన్న రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యటకుల రక్షణ కోసం భద్రతా చర్యలు తీసుకోవాలని, టూరిస్టులు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో సాయుధ బలగాలను మోహరించాలని కేంద్ర హోం శాఖ, ఆయా రాష్ట్రాలను ఆదేశించాలని సుప్రీంకోర్టులో న్యాయవాది విశాల్ తివారీ పిటిషన్ దాఖలు చేశారు.



# ఉగ్రదాడితో పాక్ వెన్నులో వణుకు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉప్రక్రమించింది. అయితే, దాడి ఘటన తర్వాత భారత్ ఎలాంటి చర్యలు తీసుకుబోతోందని పాకిస్థాన్ భయాందోళనకు గురవుతున్నది. ఈ క్రమంలో ఈ నెల 24,25 తేదీల్లో జరిగిన ఎకనామిక్ జోన్‌లో కరాచీతీరంలో ఉపరితలం నుంచి ఉపరితలం వరకు లక్ష్యాలను ఛేదించే క్షిపణులను పరీక్షించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, పరిణామాలన్నింటిని భారతీయ ఏజెన్సీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. గతంలో ఉగ్రవాదులు దాడులకు ఆత్మాహుతికి పాల్పడడంతో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పాకిస్తాన్‌పై భారత్ సైర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మళ్లీ భారత ఎలాంటి దాడులు చేస్తుందోనని పాకిస్థాన్ ఆందోళనకు గురవుతున్నారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సింధు జలాల ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ దేశంపై ఆందోళన మరింత పెరిగింది. భారత్ దాడి చేస్తుందని పాకిస్థాన్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే మిస్పైల్స్‌ని పరీక్షిస్తుంది. పాకిస్థాన్ వైమానిక దళం, నావికదళానికి నోటీసులు జారీ చేసింది. ఏదైనా దాడి జరిగితే ప్రతిస్పందించాలని సైన్యాన్ని అప్రమత్తం చేసింది. పాకిస్థాన్ నేవీ విన్యాసాలు మొదలుపెట్టిందని భారత్‌లో రక్షణ, భద్రతా సంస్థల వర్గాలు తెలిపాయి. భారత కదలికలను పాక్ పరిశీలిస్తూ వస్తున్నది. పహల్గాం దాడిఘటనకు పాల్పడినవారితో పాటు వారి స్పాన్సర్లను జవాబుదారీగా చేస్తామని భారత్ స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో జరుగుతున్న కార్యకలాపాలను భారత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయి.

పాకిస్థాన్ సైన్యం సన్నాహాలను పర్యవేక్షిస్తున్నారు. పహల్గాం దాడి తర్వాత భారతదేశంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గాం దాడితో పాకిస్థాన్ సంబంధాలపై చర్చించారు. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును ఉపసంహరించుకునే వరకు.. 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు కేంద్రం చర్యలు తీసుకున్నది. అయితే, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణం ప్రభావం చూపకపోయినా.. దీర్ఘకాలికంగా ఇబ్బందులుపడే అవకాశాలున్నాయి. అలాగే, అట్టారిలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కూడా తక్షణమే మూసివేశారు. ఎస్ఏఏఆర్‌సీ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ జాతీయులను భారత్‌లో పర్యటించేందుకు అనుమతించరు. గతంలో పాక్ జాతీయులకు జారీ చేసిన వీసాలు రద్దయ్యాయి. వీసాలు రద్దయిన నేపథ్యంలో భారత్‌ను విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం ఉంటుంది.



# పహల్గాం దాడివేళ పాక్ హైకమిషన్‌లోకి కేక్!

## నెటిజన్ల ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై పెద్ద ఎత్తున ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌వద్ద ఆందోళనలు చేసారు. అయితే ఈక్రమంలో ఒక వ్యక్తి కేక్‌బాక్స్‌తో పాక్ హైకమిషన్ కార్యాలయానికి వెళుతున్నట్లు కనిపిస్తున్న ఒక విడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఏసంబరాలకోసం మీరు కేక్ తీసుకెళుతున్నారు. మీరు పాకిస్థాన్ హైకమిషన్‌కు చెందిన వ్యక్తేనా ఈ బాక్స్‌లో ఏముంది. కేక్ తీసుకెళ్లే సందర్భం ఏమిటి అని మీడియా ప్రతినిధులు ప్రశ్నలు వేసినా ఎలాంటి సమాధానం చెప్పకుండానే ఆ వ్యక్తి వెళ్లిపోయినట్లు విడియోల్లో కనిపిస్తోంది. దీనిపై నెటిజన్లు మండిపడుతున్నారు. పహల్గాం ఘటనతో విషాదం నెలకొన్న వేళ సంబరాలేమిటి అని ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్ హైకమిషన్‌లోపనిచేస్తున్న ఆ దేశ సైనిక సిబ్బందిని దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అలాగే పాక్‌ప్రభుత్వ అధికారిక ఎక్స్ ఖాతాను కూడా భారత్‌లో నిషేధించారు.

# అమెరికాలో భారత విద్యార్థులకు ఊరట




## వీసాల రద్దు నిలిపివేతకు కోర్టు ఆదేశం

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపివేసిన ఎస్ఇవిఐఎస్ (స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందిన వారున్నారు. అమెరికా విదేశాంగ శాఖ వీరి వీసాలను రద్దు చేయడంతో పాటు ఎస్ఇవిఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు కోర్టును ఆశ్రయించారు. మరో వైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలో పడ్డారని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు.

ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొంటున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగించారన్నారు. 'క్యాచ్ అండ్ రివోక్' పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో విద్యార్థి వీసా ఉన్న వారి పరిస్థితిని ఎఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.

అమెరికాలో చాలామంది భారతీయులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ కింద ఉన్నారు. దీంతో వారికి తాత్కాలికంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా స్టెమ్ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి ఈ అవకాశం లభిస్తుంది. దాదాపు 36 నెలలపాటు అక్కడ పని చేయవచ్చు. ఈ సమయాన్ని వారు హెచ్-1బి వర్క్ వీసా వంటివి సాధించేందుకు వారధిగా వాడుకొంటారు. ఒపిటి స్టేటస్ పోతే అమెరికాలో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది.

తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషల్ పేర్కొంది.

ఒక విద్యార్థిపై గృహహింస కేసే నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దయిన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటున్నారు.

# 10నిమిషాల్లోనే కుట్రపూర్తిచేసిన ఉగ్రముష్కరులు

**పహల్‌గాంవ్, ఏప్రిల్ 24:** ప్రశాంతంగా ఉండే కశ్మీర్ లోయ తూటాల శబ్దంతో మార్మోగిపోయింది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు నరమేధం సృష్టించారు. విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 27మంది అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో పచ్చిక బయలుపై కూర్చుని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై మంగళవారం మధ్యాహ్నం ఈ దాడి జరిగింది. పైన్ అడవి నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకుల వైపు దూసుకెళ్లింది. పురుషులే లక్ష్యంగా కాల్పులకు తెగబడింది. ఐదారుగుగురు ఉగ్రవాదులు మూడు ప్రదేశాలవైపుకు ఏకే47 రైఫిల్స్‌తో పరుగులు తీశారు. మధ్యాహ్నం 1:50 గంటల సమయంలో తొలి తూటా పేల్చిన ఉగ్రవాదులు.. 10 నిమిషాల్లోనే పని పూర్తి చేసుకొని వచ్చినదారినే అడవిలోకి పారిపోయారు. ఇక దాడి జరిగిన అరగంట తర్వాత పోలీసులు సమాచారం అందినట్లు తెలుస్తోంది. అప్పటికే ఉగ్రమూక తప్పించుకుని పారిపోయింది. ఇక ఉగ్రవాదులు బాడీ కామ్‌లు, హెల్మెట్‌లో అమర్చిన కెమెరాలు ధరించారని, మొత్తం దాడి దృశ్యాలను రికార్డు చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబూతల్హాగా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

సైనికదుస్తులు, కుర్తా పైజామాలు ధరించి వచ్చిన ఐదారుగురు ఉగ్రవాదులు ఈ దాడిలో పాల్గొన్నట్టు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. దాడికి కొన్ని రోజుల ముందే ఈ గ్రూపుసహా పలువురు పాకిస్థానీ ఉగ్రవాదులు కశ్మీరులోకి చొరబడినట్టు నిఘా వర్గాలు వెల్లడించాయి. పెహల్‌గామ్ ఉగ్రదాడి జరిపింది తామేనంటూ నిషిద్ధ లష్కరే తాయిబా అనుబంధ గ్రూపు ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్) ప్రకటించిన నేపథ్యంలో లష్కరే తాయిబా ముఖ్య నాయకుడు సైఫుల్లా కసూరీ ఈ దాడికి సూత్రధారిగా వ్యవహరించినట్టు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి.

# వాణిజ్య ఒప్పందంపై చర్చలు షురూ..

## భారత్ సుంకాలు తగ్గిస్తుందన్న డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** భారత్ సుంకాలు తగ్గిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. కొన్ని రకాల వస్తువులపై భారత్ సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఓవల్ ఆఫీసులో పాత్రికేయులతో ఈ మేరకు మాట్లాడారు. అయితే ఏ ఉత్పత్తులపై తగ్గింపు ఉంటుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై భారత్, అమెరికా అధికారులు ఈ నెల 23న వాషింగ్టన్‌లో చర్చలు ప్రారంభించారు. భారత్‌తో ఒప్పందం వల్ల అమెరికా వస్తువులకు కొత్త మార్కెట్లు తెరుచుకుంటాయని, ఇరు దేశాల్లోని రైతులు, ఉద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కొత్త అవకాశాలు వస్తాయని అమెరికా ఇప్పటికే పేర్కొంది. టారిఫ్, టారిఫేతర



అడ్డంకులను అమెరికా తగ్గించుకోవాలనుకున్నట్లు యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ పేర్కొన్నారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన షరతుల (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్)కు ఇరు దేశాలు తుదిరూపునిచ్చాయి కూడా. 90 రోజులపాటు టారిఫ్ అమలుకు అమెరికా విరామం ప్రకటించిన నేపథ్యంలో ఈ మూడు రోజుల చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. భారత్ తరఫు బృందానికి వాణిజ్య విభాగ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహిస్తున్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ మాత్రం విభిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడిన సంగతి తెలిసిందే. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఈ నేపథ్యంలోనే చర్చలు జరుగుతున్నాయి.

# బిన్‌లాడెన్‌కు పాక్ ఆర్మీచీఫ్‌కు తేడా ఏమీలేదు!

## పెంటగాన్‌మాజీ అధికారి మైఖేల్ రూబిన్



**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన భీకరదాడిపై అమెరికా మాజీ అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. కరుడుగట్టిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్, పాకిస్థాన్ ఆర్మీఛీఫ్ అసీం మునీర్‌కు పెద్ద తేడా లేదని పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ వ్యాఖ్యానించారు. బిన్‌లాడెన్ అప్పుడు కలుగులో దాక్కుడున్నాడని, ఇప్పుడు మునీర్ ప్యాలెస్‌లో జీవిస్తు న్నాడని అన్నారు. ఇదొక్కటే వారి మధ్య తేడా అని చెప్పారు. అప్పుడు అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఇలాంటి దాడే జరిగిందని మైఖేల్ రూబిన్ గుర్తుచేశారు. మళ్లీ ఇప్పుడు అగ్ర రాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తుండగా పహల్గాంలో ముష్కరులు నరమేధానికి పాల్పడ్డారని అన్నారు. అయితే దాడిపై పాక్ స్పందిస్తూ తమకు సంబంధం లేదని స్థానికులే ఘోరానికి పాల్పడ్డారని నిందిస్తోందని చెప్పారు. ఇలాంటి నాటకాలు ఎన్ని ఆడినా ఆదేశ వక్రబుద్ధి ఎలాంటిదో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. పాక్‌ను ఉగ్రవాద ప్రేరేపితదేశంగా, మునీర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించాలని కోరారు. ఇదిలా ఉండగా, పహల్గాంలోని ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు భీకరదాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే. కాగా, కొద్ది రోజులు క్రితం పాక్ ఆర్మీచీఫ్ అసీం మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. మన ఉద్దేశం స్పష్టం. కశ్మీర్ గతంలోనూ మన జీవనాడిలా ఉండేది. భవిష్యత్తులోనూ ఉంటుంది. దానిని మనం ఎప్పటికీ మరిచిపోలేం. ఈ పోరాటంలో కశ్మీరీ సోదరులను ఒంటరిగా వదిలేయం అని వ్యాఖ్యానిం చారు. ఆ తర్వాతే పాశవిక దాడి జరగడం చర్చనీ యాంశంగా మారింది.

వేళ్లన్నీ ఆయనవైపే పాకిస్థాన్ వైపే చూపించాయి. అయితే అసీం మునీర్‌కు భారత్‌పై తీవ్రమైన ద్వేషంతో ఉంటాడన్న పేరుంది. ఆయన ప్రకటనలు కూడా ఎప్పుడూ ఉగ్ర దాడికి పురిగొల్పేలానే ఉంటాయి. ఇప్పుడే అదే జరిగిందని అంతా భావిస్తున్నారు. కానీ దీనిపై మునీర్ ఇంకా స్పందించలేదు.

# జమ్ముకాశ్మీర్‌కు వెళ్లకండి.. యుఎస్ పౌరులకు అమెరికా హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత జమ్ముకశ్మీర్‌కు అమెరికన్లు వెళ్లొద్దని ఆ దేశ ప్రభుత్వం సూచించింది. మళ్లీ ఉగ్రదాడులు జరగడంతోపాటు పౌర అశాంతి నెలకొనే అవకాశం ఉందని పేర్కొంది. అందుకే జమ్ముకశ్మీర్‌కు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పరోక్షంగా తెలిపింది. ఈ మేరకు బుధవారం ట్రావెల్ అడ్వైజరీ జారీచేసింది. సరిహద్దులకు 10 కిలోమీటర్ల వరకు వెళ్లవద్దు కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితి తలెత్తే లేదా ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉంది. ఆప్రాంతానికి వెళ్లవద్దు. తూర్పులద్దాఖ్, దాని రాజధానిలేహ్‌కు వెళ్లొచ్చు. ఇక నియంత్రణ రేఖ వద్ద కూడా హింసాత్మక ఘటనలు జరగొచ్చు. కశ్మీర్ లోయలోని శ్రీనగర్, గుల్‌మార్గ్, పహల్గాంలో హింస చెలరేగవచ్చు. సైనిక ఘర్షణకు అవకాశాలు ఎక్కువగా ఉండటంతో సరిహద్దులకు 10 కిలోమీటర్ల వరకు వెళ్లవద్దు అని అమెరికా విదేశాంగశాఖ పేర్కొంది. భారత్‌కు అమెరికా సంపూర్ణ మద్దతును ప్రకటించింది. పహల్గాం దాడిని ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా ఖండించారు. దాడి జరిగిన కొన్ని గంటల్లోనే ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఆయన ప్రధాని మోదీకి నేరుగా కాల్ చేసి మాట్లాడారు. ఉగ్రవాదులను పట్టుకోవడంలో భారత్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.



# న్యూజెర్సీలో కార్చిచ్చు బీభత్సం

**న్యూజెర్సీ(అమెరికా), ఏప్రిల్ 24:** అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. పైన్ బారెన్స్‌లో దావాగ్ని ధాటికి 45 చదరపు కిలోమీటర్ల పరిధిలోని అటవీ ప్రాంతం కాలి బూడిదైంది. బలమైన గాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. కార్చిచ్చును అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. న్యూజెర్సీలోని పైన్ బారెన్స్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు అంతకంతకూ విస్తరిస్తోంది. భారీ ఎత్తున పొగలు వెలువడుతున్నాయి. దావాగ్నిని అదుపులోకి తీసుకొచ్చేందకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. చిన్న తరహా విమానాలతోనూ మంటలార్పుతున్నారు. బలమైనగాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. దీంతో దావాగ్నిని అదుపు చేయడం ఫైర్ సిబ్బందికి సవాలుగా మారింది. సహాయక చర్యల దృశ్యాలు వొళ్లు గగుర్పొడిచేవిధంగా కనిపిస్తున్నాయి. కార్చిచ్చు నేపథ్యంలో సమీపంలోని లేసీ, ఓషన్ టౌన్‌షిప్‌నకు చెందిన 5 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సమీపంలోని జనావాసాలకు మంటలు వ్యాపించడంతో పలు ఇళ్లు, వాహనాలు కాలిబూడిదయ్యాయి. దావానలం కారణంగా ఎవరూ గాయపడలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ వారాంతంలో వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్న అధికారులు మంటలు అదుపులోకి వస్తాయని భావిస్తున్నారు. రెండో అతి పెద్దది న్యూజెర్సీలో గత 20 ఏళ్లలో సంభవించిన కార్చిచ్చుల్లో ఇది రెండో అతి పెద్దదని అధికారులు తెలిపారు.

2007లో సంభవించిన కార్చుచ్చు అతి పెద్దదని, ఆ సమయంలో 67 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం కాలిబూడిదైనట్టు వివరించారు. పైన్ బారెన్స్‌లో కార్చిచ్చులు సాధారణంగా సంభవిస్తాయనితెలిపారు. మరోవైపు, దక్షిణ కొరియాలో కార్చిచ్చులు బీభత్సం సృష్టిస్తున్నాయి. దావానలం కారణంగా మరణించినవారి సంఖ్య 24కు పెరిగింది. కార్చిచ్చులనుఅదుపులోకి తెచ్చేందుకు వేలాది మంది అగ్ని మాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. గత శుక్రవారం ప్రారంభమైన కార్చిచ్చులు గతంలో ఏర్పడిన అనేక కార్చిచ్చుల కంటే తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు హాన్‌డక్‌అన్నారు. బలమైన గాలుల వల్ల మంటలను ఆర్పడానికి ఫైర్ సిబ్బందికి ఇబ్బంది ఎదురవుతోందని చెప్పారు. దాదాపు 4వేల650 మంది అగ్నిమాపక సిబ్బంది, సైని కులు, ఇతర సిబ్బంది 130 హెలికాప్టర్ల సహా యంతో మంటలను ఆర్పడానికి యత్నిస్తున్నట్టు తెలిపారు.

# దేశ సమగ్రతే అన్నింటికన్నా ప్రధానం..

## సర్కారుకు అండగా ఉంటాం: కర్ణాటక డిప్యూటీ సిఎం



**చామరాజనగర్, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సిఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డికె శివకుమార్ స్పందించారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబతామని అన్నారు. కొందరు దీన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కలిసి శాంతిని కాపాడుకోవాలని, ఈ సమయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు.

మరోవైపు, పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయిక మండలి సిడబ్ల్యుసి తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే హిందువులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాల పైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది.

అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించేందుకు ఈ నెల 25న దేశ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ తెలిపారు.

ఆట

# సహజ ఓటమి



న్యూఢిల్లీ: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య మహిళల డబ్ల్యూ100 చార్లోట్స్‌విల్లె ఓపెన్ టోర్నీలో తెలంగణ క్రీడాకారిణి యామలపల్లి సహజ మెయిన్ డ్రా కు అర్హత సాధించడంలో విఫలమైంది. అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలోని చార్లట్స్‌విల్లె నగరంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో సహజ టోమి చెందింది. ప్రపంచ ర్యాకింగ్స్‌లో 320వ స్థానంలో ఉన్న సహజ క్వాలిఫయింగ్ తొలి రౌండ్ మ్యాచ్‌లో 6-0, 6-1తో బ్రెజిల్‌కు చెందిన మరియా కరోలినా ఫెరీరా టర్బెటోపై విజయం సాధించింది. అయితే క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్ మ్యాచ్‌లో సహజ 4-6, 1-6తో ప్రపంచ 556వ ర్యాంకర్, రష్యాకు చెందిన మరియా కొజిరివా చేతిలో ఓటమిపాలైంది. 93 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ 4 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తన సర్వీస్‌ను ఏడు సార్లు కోల్పోయిన ఆమె ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేసింది. సహజ ఫస్ట్ సర్వ్‌లో 17 పాయింట్లు, సెకండ్ సర్వ్‌లో 11 పాయింట్లు సాధించింది. కాగా పుణేలో ఈ నెల తొలి వారంలో జరిగిన బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాక సహజ ఆడిన తొలి టోర్నమెంట్ ఇదే కావడం గమనార్హం.

మహిళల ముక్కోణపు వన్డే..

# భారత్‌తో శ్రీలంక ఢీ

## ఆతిథ్య జట్టులో భారీ మార్పులు



న్యూఢిల్లీ: స్వదేశంలో టీమిండియాతో జరగనున్న మహిళల ముక్కోణపు వన్డే టోర్నమెంట్ కోసం శ్రీలంక జట్టు భారీ మార్పులు చేసింది. ఈ టోర్నీలో శ్రీలంకతో పాటు, భారత్, దక్షిణాఫ్రికా జట్టు పాల్గొంటున్నాయి. ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న ఈ ముక్కోణపు టోర్నీ కోసం శ్రీలంక జట్టు 8 మార్పులు చేసి 17 మందితో కూడిన జట్టునున ప్రకటించింది. గత నెలలో న్యూజిలాండ్ చేతిలో శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు 0-2తో సిరీస్ కోల్పోవడంతో జట్టును ప్రక్షాళన చేసింది. సీనియర్ బ్యాటర్ చమరి ఆటపట్టు లంక జట్టుకు సారథ్యం వహిస్తుండగా, న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆకట్టుకున్న మీడియం పేసర్ మల్లీక మదారాకు తొలిసారి వన్డే జట్టులో చోటు దక్కింది. ఈ టోర్నమెంట్‌లో ఒక్కో జట్టు మిగిలిన రెండు జట్లతో రెండేసి సార్లు తలపడనుంది. మ్యాచ్‌లన్నీ ప్రేమదాస స్టేడియంలోనే జరగనున్నాయి. వచ్చే నెల 11న ఫైనల్ జరుగుతుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంకతో భారత్ అమ్మాయిల జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. ఇక శ్రీలంక జట్టులో చమరి ఆటపట్టు (కెప్టెన్), హర్షిత సమరవిక్రమ, విష్మి గుణరత్నే, నీలాక్షిక సిల్వ, కవిషా దిల్హారి, అనుష్క సంజీవని, మనుడి ననయక్కర, హాసిని పెరెరా, ఆచిని కులసూర్య, పియూమి బడాల్గే, దేవ్‌మి విహాంగ, హన్సిమ కరుణరత్నె, మల్కీ మదారా, ఇనోషి ప్రియదర్శిని, సుగంధిక కుమారి, రష్మిక, ఇనోక రణవీర ఉన్నారు.



నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్‌లో..

# విద్యా, మీనా, నీహారిక, దమ్నీ సింగ్‌కు స్వర్ణాలు

## గౌతమ్, రీగన్‌కు రజతం, కాంస్యం



న్యూఢిల్లీ: కొచ్చిలో జరిగిన నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ పోటీలో మహిళల విభాగంలో 400 మీటర్ల హార్డిల్స్‌లో ఒలింపియన్ విద్య రామ్‌రాజ్ 56.04 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణం గెలుచుకుంది. అంతేకాకుండా 2025 ఆసియా ఛాంపియన్‌షిప్‌కు అర్హత సైతం సాధించింది. ఆమె సమయం సరితాబెన్ గయాక్వాడ్ 2019 మార్కు 57.21 సెకన్లను అధిగమించి కొత్త మీట్ రికార్డును కూడా సృష్టించింది. అను ఆర్ 58.26 సెకన్లతో రెండవ స్థానంలో, అశ్విని ఆర్ 1 నిమిషం 2.41 సెకన్లతో మూడవ స్థానంలో నిలిచారు. కేరళలో జరుగుతున్న నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ కాంపిటీషన్-2025లో భాగంగా పోల్‌వాల్ట్ క్రీడలో సరికొత్త జాతీయ రికార్డు నమోదైంది. పురుషుల విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన దేవ్‌కుమార్ మీనా 5.35 మీటర్లు ఎత్తుకు దూకాడు. తద్వారా గతంలో తన పేరిటే ఉన్న (5.32 మీటర్ల) రికార్డును బ్రేక్ చేసి స్వర్ణం సాధించాడు. ఈ పోటీలలో తమిళనాడు అథ్లెట్లు గౌతమ్ (5.15 మీటర్లు), రీగన్ (5.10 మీటర్లు) వరుసగా రజతం, కాంస్యం గెలుచుకున్నారు. పురుషుల 400 మీటర్ల హార్డిల్స్‌లో యశస్ పలాక్ష 49.32 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయంతో స్వర్ణం సాధించాడు. పురుషుల హ్యామర్ త్రోలో దమ్నీత్ సింగ్ 68.30 మీటర్లు దూకి స్వర్ణం గెలుచుకోగా, ప్రవీణ్ కుమార్ రజతం, గుర్దేవ్ సింగ్ కాంస్యం సాధించారు. మహిళల ట్రిపుల్ జంప్‌లో నిహారిక వశిష్ట్ 13.49 మీటర్లు దూకి స్వర్ణం సాధించింది.

# పాక్ సూపర్ లీగ్‌లో న్యూజిలాండ్ విధ్వంసకర వీరుడి హవా

## పాక్ ప్లేయర్‌ను సొంత అడ్డాలో నిలదీత

న్యూఢిల్లీ: న్యూజిలాండ్ విధ్వంసకర వీరుడు కొలిన్ మున్రో ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్-2025 ఆడుతున్నాడు. ఈ లీగ్‌లో అతను డిఫెండింగ్ ఛాంపియన్ ఇస్లామాబాద్ యునైటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇస్లామాబాద్ ముల్తాన్ సుల్తాన్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్లఓ ఇస్లామాబాద్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపులో మున్రో కీలకపాత్ర పోషించాడు. 28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 45 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో మున్రో ఆటతీరుతో కాకుండా వార్తలో ప్రముఖంగా నిలిచాడు. మున్రో బ్యాటింగ్ చేస్తుండగా సుల్తాన్స్ బౌలర్ ఇఫ్తికార్ అహ్మద్‌తో గొడవ జరిగింది. ఇన్నింగ్స్ 10వ ఓవర్ మూడో బంతిని ఇఫ్తికార్ బ్లాక్ హోల్‌లోకి వేయగా, మున్రో దాన్ని విజయవంతంగా అడ్డుకున్నాడు. అయితే ఇఫ్తికార్ చక్ (చట్ట విరుద్ధమైన బౌలింగ్ శైలి) చేస్తున్నాడని మున్రో ఆరోపించాడు. దీంతో ఒక్కసారిగా సహనం కోల్పోయిన ఇఫ్తికార్ మున్రో వైపు దూసుకొచ్చి ఏదో అన్నాడు. దీనికి మున్రో కూడా ధీటుగానే సమాధానం చెప్పాడు. చకింగ్ చేస్తున్నావని చెప్పడంలో తప్పేముందని నిలదీశాడు. మధ్యలో సుల్తాన్స్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ జోక్యం చేసుకున్నాడు. అతను కూడా మున్రోతో వాగ్వాదానికి దిగాడు. దీంతో మైదానంలో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు అంపైర్ల జోక్యంతో పరిస్థితులు చక్కబడ్డాయి. లీగ్ వారిదే కావడంతో మున్రో చేసేదేమీ లేక బ్యాటింగ్‌ను కొనసాగించాడు. ఛేదనలో తన జట్టు విజయానికి మంచి పునాది వేసి ఔటయ్యాడు. ఆండ్రీయస్ గౌస్ (80 నాటౌట్) చివరి వరకూ క్రీజ్‌లో ఉండి ఇస్తామాబాద్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఈ మ్యాచ్‌లో ఇఫ్తీకార్ 2 ఓవర్లు వేసి వికెట్ లేకుండా 20 పరుగులు సమర్పించుకున్నాడు.



# ఆరెంజ్ ఆర్మీ దారుణ ప్రదర్శన

## అద్భుతం జరిగితేనే ప్లే ఆఫ్స్

## బలహీనంగా మారిన బలమైన బ్యాటింగ్

న్యూఢిల్లీ: ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ దారుణ ప్రదర్శన కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్‌తో 23ఏ ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ఆరెంజ్ ఆర్మీ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇది సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆరో ఓటమి. హాట్ ఫేవరేట్‌గా, డిఫెండింగ్ రన్నరప్‌గా ఈ సీజన్ బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ చెత్త ప్రదర్శనతో దాదాపుగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. అద్భుతం జరిగితే తప్పా ఆరెంజ్ ఆర్మీ ప్లే ఆఫ్స్ చేరలేదు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 286 పరుగుల రికార్డ్ స్కోర్ నమోదు చేసి భారీ విజయంతో ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో ఘోర పరాజయాలను చవిచూసింది.

పంజాబ్ కింగ్స్‌తో 246 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి రెండో విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఆరెంజ్ ఆర్మీ.. అనంతరం ముంబై ఇండియన్స్‌తో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడి 6 పరాజయాలతో పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో కొనసాగుతోంది. లీగ్ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇంకా 6 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లే ఆఫ్స్ చేరాలంటే సన్‌రైజర్స్ ఈ 6 మ్యాచ్‌లకు 6 గెలవాలి. అప్పుడే 16 పాయింట్లతో టోర్నీలో ముందడుగు వేయగలదు. ఈ 6 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ ఓడినా ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. సన్‌రైజర్స్ నెట్ రన్‌రేట్ (-1.361) కూడా దారుణంగా ఉంది. కాబట్టి తదుపరి 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించడమే కాకుండా నెట్ రన్‌రేట్ కూడా మెరుగుపర్చుకోవాలి. మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడితే మాత్రం సన్‌రైజర్స్ హైదరాబాద్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమిస్తోంది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో చెన్నై సూపర్ కింగ్స్‌తో ఈ నెల 25న, గుజరాత్ టైటాన్స్‌తో మే 2న, ఢిల్లీ క్యాపిటల్స్‌తో మే 5న, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో 10, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో 13న, లక్నో సూపర్ జెయింట్స్‌తో మే 18న ఆడనుంది.

ఇందులో రెండు మ్యాచ్‌లు మాత్రమే హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో ఉన్నాయి. ఈ 6 మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ విజయం సాధించాలంటే అద్భుత ప్రదర్శన కనబర్చాలి. ఇక సన్‌రైజర్స్ ప్రధాన బలమైన బ్యాటింగే బలహీనంగా మారింది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి ఘోర వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. పరిస్థితులతో సంబంధం లేకుండా బ్యాట్‌ను ఊపుతూ సన్‌రైజర్స్ బ్యాటర్లు మూల్యం చెల్లించుకుంటున్నారు. జట్టులో ఒక్క స్ట్రోక్ మేకింగ్ బ్యాటర్ లేకపోవడం బలహీనతగా మారింది. పేలవ బ్యాటింగ్‌కు తోడు చెత్త బౌలింగ్ జట్టుకు తీవ్ర నష్టం చేస్తోంది. స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకపోవడం, అనుభవం కలిగిన మహమ్మద్ షమీ తేలిపోతుండటం, సిమర్జిత్ సింగ్, ఉనాద్కత్, ఇషాన్ మలింగా వంటి బౌలర్లపై నమ్మకం ఉంచే పరిస్థితి లేకపోవడం సన్‌రైజర్స్ కష్టాలను రెట్టింపు చేస్తోంది.

# వాణిజ్యం

## 7.39 లక్షల మందికి కొత్తగా ఇపిఎఫ్ఒ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఇపిఎఫ్ఒ సామాజిక భద్రతా పథకం కిందకు ఫిబ్రవరి నెలలో నికరంగా రూ.16.10 లక్షల మంది సభ్యులు చేరారు. 2024 ఫిబ్రవరి నెలలో సభ్యుల నికర చేరికతో పోలిస్తే 4శాతం ఎక్కువ మందికి ఉపాధి లభించినట్లు ఇపిఎఫ్ఒ పేరోల్ గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఇందులో 7.39 లక్షల మంది కొత్తగా చేరారు. పెరుగుతున్న ఉపాధి అవకాశాలు, ఉద్యోగుల ప్రయోజనాలపై విస్తృతమవుతున్న అవగాహన, ఇపిఎఫ్ఒ అవగాహన కార్యక్రమాలు కొత్త సభ్యుల చేరిక పెరిగేందుకు కారణమని కార్మిక శాఖ తన ప్రకటనలో పేర్కొంది. కొత్త సభ్యుల్లో 4.27 లక్షల మంది 18-25 యేళ్ల వయసు నుంచి ఉన్నారు. మొత్తం కొత్త సభ్యుల్లో వీరి వాటాయే 58 శాతంగా ఉంది. అంటే సంఘటిత రంగంలో వీరు మొదటిసారి ఉపాధి పొందినట్లు తెలుస్తోంది. సుమారుగా 13.18 లక్షల మంది సభ్యులు ఒక సంస్థను వీడి మరో సంస్థలో చేరిపోయారు. గతేడాది ఇదే నెలలో పోల్చి చూస్తే 12శాతం పెరుగుదల నమోదైంది. పాత ఖాతాను మూసివేయకుండా, కొత్త సంస్థకు బదిలీ చేసుకున్నారు. ఫిబ్రవరిలో ఇపిఎఫ్ఒలో నికరంగా చేరిన సభ్యుల్లో 3.37 లక్షల మంది మహిళలు కావడం గమనార్హం. 2024 ఫిబ్రవరి గణాంకాలతో పోలిస్తే 9.23శాతం పెరుగుదల నమోదైంది. ఇందులో 2.08 లక్షల మంది కొత్తగా చేరారు. 2024 ఫిబ్రవరితో పోలిస్తే కేవలం 1.26 శాతమే పెరిగింది. అత్యధికంగా మహారాష్ట్ర నుంచి ఫిబ్రవరిలో 20.90 శాతం సభ్యులు నికరంగా చేరారు. ఆ తర్వాత తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, హర్యానా, ఢిల్లీ, తెలంగాణ, యుపి నుంచి 5శాతానికిపైన సభ్యులు నమోదయ్యారు. ఫిష్ ప్రాసెసింగ్, నాన్ వెజిటేరియన్ ఆహార కేంద్రాలు, సొసైటలు, క్లబ్‌లు, స్వీపింగ్‌సేవల్లో సభ్యుల చేరిక పెరిగింది. ఎగుమతి సేవల్లో సభ్యుల చేరిక 41.72శాతంగా ఉంది.



## సెన్సెక్స్, నిఫ్టీ లాభాలకు బ్యాంకింగ్ బ్రేక్

ముంబై, ఏప్రిల్ 24: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు, లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడం వంటి కారణాలతో సూచీలు నష్టాలు చవిచూశాయి.



బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు కొనసాగగా, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, అమెరికా చైనా మధ్య వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టడంతో సూచీలు మోస్తరు నష్టాలకు పరిమితమయ్యాయి. మొత్తానికి సూచీల ఏడు రోజుల లాభాల ర్యాలీకి బ్రేక్ పడింది. సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్కు దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,058.43 (క్రితం ముగింపు 80,116.49) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 79,724.55 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 315 పాయింట్ల నష్టంతో 79,801.43 వద్ద ముగి సింది. నిఫ్టీ సైతం 82 పాయింట్లు నష్టంతో 24,246 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి రూ.85.28గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.47 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,344 డాలర్ల వద్ద ట్రేడయింది.

## ప్రభుత్వ బాధ్యతల నుంచి మస్క్ వెనక్కి



వాషింగ్టన్, ఏప్రిల్ 24: ప్రపంచ కుబేరుడు, దిగ్గజ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనతో చేపట్టిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)లో తన ప్రమేయాన్ని గణనీయంగా తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. డోజ్‌కు కేటాయిస్తున్న సమయాన్ని వచ్చే నెల నుంచి తగ్గించబోతున్నట్లు చెప్పారు. టెస్లాపై దృష్టిసారించాలనే ఉద్దేశంతో వారానికి ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే డోజ్‌కు సమయం కేటాయిస్తానని మస్క్ పేర్కొన్నారు. టెస్లాపై దృష్టిసారిస్తూ అధిక సమయం దానికే కేటాయించబోతున్నట్లు మస్క్ తీసుకున్న నిర్ణయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఎలాన్ మస్క్ డోజ్ బాధ్యతలకు అధిక సమయం కేటాయించనప్పటికీ ట్రంప్ మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసిన సందర్భంగా మస్క్ తెలివి తేటలు, దేశభక్తిని కొనియాడారు. ఫెడరల్ సంస్కరణల్లో ఆయన చేసిన కృషిని సమర్థించారు. 2025 మొదటి త్రైమాసికంలో టెస్లా లాభాలు 71శాతం క్షీణించాయి. మస్క్ సంపద తగ్గడానికి తాను వ్యాపారాల్లో పెరుగుతున్న రాజకీయ ప్రమేయమే కారణమని తెలుస్తోంది. ట్రంప్ ఎన్నికల ప్రచారానికి మస్క్ భారీగా ఖర్చుచేశారు. దీంతో అమెరికా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ అధిపతిగా బాధ్యతలు స్వీకరించారు.

## ఆపిల్, మెటాలపై 'ఇయు' భారీ జరిమానా..

వాషింగ్టన్, ఏప్రిల్ 24: ఆపిల్, మెటాపై ఐరోపా సమాఖ్య వేసిన భారీ జరిమానాను అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. ఇదో కొత్తరకం దోపిడీ అని ఆగ్రహం వ్యక్తంచేసింది. అమెరికా కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటే సహించబోమని హెచ్చరించింది. అమెరికన్ కంపెనీలను ప్రత్యేకంగా లక్ష్యం చేసుకొని, బలహీనపరిచే, ఆవిష్కరణలను అణచివేసే, సెన్సార్ షిప్‌ను అనుమతించే చర్యలను ప్రత్యక్ష ముప్పుగా పరిగణిస్తాం అని పేర్కొంది. ఆపిల్, మెటాపై ఐరోపా సమాఖ్య నియంత్రణ సంస్థలు భారీ జరిమానా విధించాయి. యాపిల్‌పై 500 మిలియన్ యూరోల (దాదాపు రూ.5,000 కోట్లు) అపరాధ రుసుమును యూరోపి యన్ కమిషన్ విధించింది. యాప్ స్టోర్‌కు వెలుపల, తక్కువ ధర ఉండే ఆప్షన్లకు వెళ్లకుండా యాప్ తయారీదార్లను ఆపిల్ అడ్డుకుంటోందనే కారణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగదార్లను వ్యక్తిగతీకరించిన ప్రకటనలు చూడడం లేదా వాటిని చూడకుండా ఉండడానికి డబ్బులు చెల్లించేలా బలవంతం చేసినందుకు మెటా ప్లాట్‌ఫామ్స్‌పై 200 మిలియన్ యూరోల(సుమారు రూ.2000 కోట్లు) జరిమానా వేసింది. 60 రోజుల్లోగా యాపిల్, మెటా సంస్థలు యూరోపియన్ కమిషన్ నిర్ణయాలు అమలుచేయాలి. ఈయూ కూటమిపైనా ట్రంప్ సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికైతే 90 రోజుల విరామం ప్రకటించారు. అమెరికా విధించిన సుంకాలు అన్యాయంగా ఉన్నాయని, నష్టదాయకమైనవని ఈయూ భావిస్తోంది. దీనివల్ల ఇరువైపులా మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం ముప్పు వాటిల్లుతుందని యూరోపియన్ కమిషన్ పేర్కొంది. తాము ఆశించినట్లుగా ఇరుదేశాల మధ్య న్యాయమైన రీతిలో చర్చలు జరిగితే.. ప్రతీకార చర్యలను ఎప్పుడైనా నిలిపివేసే అవకాశం ఉంటుందని గతంలో తెలిపింది. ఈ నేపథ్యంలో ఈయూ జరిమానా, వైట్‌హౌస్ హెచ్చరికలు చోటు చేసుకున్నాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.